తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




మంగళవారం డిసెంబర్ 16 2025 | సంపుటి :03 | సంచిక :166 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## దిల్లీలో తీవ్ర పొగమంచు



### ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటనలో జాప్యం

దిల్లీలో తీవ్రమైన పొగమంచు కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ మూడు దేశాల పర్యటన లో జాప్యం నెలకొంది. జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటన కు సోమవారం ఉదయం 8.30 గంటలకు ప్రధాని మోదీ బయల్దేరాల్సి ఉంది. అయితే దిల్లీ విమానాశ్రయంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో ప్రధాని విమానం ఆలస్యమయినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. పేజి 2లో ▶

## దేవుడికి విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలా?: సుప్రీంకోర్టు



ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది . ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లో గల బాంకీ బిహారీజీ ఆలయం లో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. పేజి 2లో ▶

## గంగమ్మ నెత్తిన 'కనిపించని శత్రువు'.. భయపెడుతోన్న అమెరికా అణు డివైజ్..!



2లో

# జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోదీ



ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు

భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు

భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్-జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఎ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

## హయత్‌నగర్ వద్ద రోడ్డు ప్రమాదం

ఎంబీబీఎస్ విద్యార్థిని మృతి..
తండ్రికి తీవ్రగాయాలు




హైదరాబాద్: నగరంలోని హయత్‌నగర్ పీఎస్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎంబీబీఎస్ విద్యార్థిని ఐశ్వర్య మృతిచెందారు. 2లో

## తిరుమలలో ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు



2లో

## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తా: కవిత



2లో

## విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



పవన్ తరపున కంప్యూటర్లను అందజేసిన అధికారులు

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.
- ఆయన తన సొంత నిధులతో చిలకలూరిపేటలోని శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు మరియు అవసరమైన ఇతర ఫర్నిచర్‌ను అందించారు.
- పవన్ కల్యాణ్ తరపున పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు ఈ సామాగ్రిని పాఠశాల యాజమాన్యానికి అందించారు.

2లో

## దిల్లీలో మంత్రి లోకేశ్ పర్యటన.. కేంద్రమంత్రి జయంత్ చౌదరితో భేటీ



దిల్లీ: ఏపీ మంత్రి నారా లోకేశ్ దిల్లీ పర్యటన కొనసాగుతోంది. కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్‌లతోనూ ఆయన సమావేశం కానున్నారు. విద్య, ఐటీ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించనున్నారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.

## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన సరికాదు: తలసాని



2లో

## గాయకుడు బాలు అందరివాడు



మన తెలుగవాడు కావడం గర్వకారణం
స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం
బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు

2లో

## నరసాపురం-చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం



2లో

# సంపాదకీయం

## దైవసన్నిధిలో నేరాలకు జగన్ వత్తాసు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం విలేఖరుల సమావేశంలో చెప్పిన మాటలు, చేసిన ఆరోపణలను బట్టి... రాష్ట్ర ప్రజలు పుట్టెడు కష్టాలలో ఉన్నారని ఎవరైనా నమ్మాల్సిందే! అంతేకాదు, గత ఎన్నికలలో కూటమి నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆయనకు 11 సీట్లే ఇచ్చి అన్యాయం చేశారన్న భావన కూడా కలుగుతుంది. 30 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలన్న తన కలలను కూటమి నాయకులు కల్లబొల్లి కబుర్లతో కల్లలు చేశారన్న ఉక్రోషం కూడా ఆయన మాటల్లో కనిపించింది. సుదీర్ఘంగా 2 గంటలా 43 నిమిషాల పాటు సాగిన విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలన్నీ నిజమా? అన్న అనుమానం కించిత్ కూడా రాకుండా ఆయన తనలోని నటనా కౌశలాన్ని ప్రదర్శించారు. గతంలో కేసీఆర్ ఒక్కరే ఇలా గంటలకొద్దీ విలేఖరుల సమావేశాలు నిర్వహించేవారు. అయితే, ఆయన మధ్య మధ్యలో పిట్ట కథలు చెబుతూ విలేఖరులకు బోర్ కొట్టకుండా ఉత్తేజపరిచేవారు. ఈ చాతుర్యం జగన్‌లో లేనందున సదరు సమావేశానికి హాజరైన విలేఖరులకు కచ్చితంగా బోర్ కొట్టి ఉంటుంది. అయినా ఆయన తాను చెప్పాలనుకున్న వాటిని చిత్ర విచిత్ర హావభావాలతో చెప్పుకొన్నారు. ఒక నార్సిసిస్టిక్ పర్సనాలిటీ నోటి వెంట వెలువడిన అసత్యాలను, అర్ధసత్యాలను పట్టించుకోవడం ఎందుకులే అనుకోకుండా కూటమి ప్రభుత్వంలోని పలువురు మంత్రులు ఆ వెంటనే స్పందించి జగన్‌రెడ్డికి బదులిచ్చారు. ఇంతవరకు జగన్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. అయితే, జగన్‌రెడ్డి తనలోని అక్కసును దాచుకోకుండా మధ్య మధ్యలో వెళ్లగక్కారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్యను, ఆయన బంధువు గోపీనాథ్ జెట్టి అనే ఐజీ స్థాయి అధికారిని 'వాడూ వీడూ' అని సంబోధించడం ద్వారా తనలోని కక్షను ఆయన ప్రదర్శించారు. ఇదే పని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ చేసి ఉంటే బీసీ వర్గానికి చెందిన, అది కూడా యాదవ కులానికి చెందిన అధికారులను అవమానించారని నీలి మీడియా, కూలి మీడియా గగ్గోలు పెట్టి ఉండేది. గత ప్రభుత్వంలో హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా అవినీతికి పాల్పడిన ఆరోపణలపై ఒకరిద్దరు అధికారులు విచారణ ఎదుర్కొంటున్న నేపథ్యంలో... 'దళిత అధికారులపై కక్ష ఏమిటి?' అని ఇదే నీలి, కూలి మీడియా వాపోవడం చూశాం. జగన్మోహన్‌రెడ్డి తనలోని నటనా కౌశలాన్ని ఎంతలా బయటకు తీసినా మధ్య మధ్యలో తన నిజ స్వరూపాన్ని దాచుకోలేకపోతున్నారు. ఫలితంగా అవతలి వారిని ఏక వచనంతో 'వాడూ వీడూ' అనీ సంబోధిస్తుంటారు. విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలను ఎంత మంది నమ్మారో తెలియదుగానీ... విలేఖరులు మాత్రం బాధితులయ్యారు. జగన్మోహన్‌రెడ్డి ఉపన్యాసం మొదలుపెడితే ఎంత తొందరగా వదిలిపెడతారా? అని ఎదురుచూస్తానని ఆయన పార్టీకే చెందిన మాజీ మంత్రి పేర్ని నాని ఎక్కడో చెప్పినట్టు గుర్తు! సొంత పార్టీ వారే భరించలేని ఆయన ఉపన్యాసాలను విలేఖరులు నిర్బంధంగా భరించాల్సి రావడం విషాదమే!

**బొక్కలో వేయాల్సింది ఎవరిని?**

జగన్ నోటి వెంట వెలువడిన కొన్ని ఆణిముత్యాల గురించి ఇప్పుడు చర్చించుకుందాం! ఎన్నికల హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుతున్నారు. నిజంగా అలా చేయవలసి వస్తే ఈ దేశంలో ఒక్క రాజకీయ నాయకుడు కూడా బయట తిరగలేరు. అందరూ జైల్లోనే ఉండాలి. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా అధికారం అనుభవించిన జగన్‌రెడ్డి కూడా అమలు చేయలేకపోయిన ఎన్నికల హామీలు ఎన్నో ఉన్నాయి. అందులో ముఖ్యమైనది మద్య నిషేధం! ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడంకోసం ప్రజలు కోరుకున్నా కోరుకోకపోయినా నోటికొచ్చిన వాగ్దానాలు చేయడం మన దేశంలోని నాయకులకు పరిపాటి అయింది. అధికారం అప్పగిస్తే స్వర్గాన్ని దివి నుంచి భువికి తీసుకు వస్తామని చెబుతారు. అందరికీ అన్నీ ఉచితంగా ఇస్తామని చెబుతారు. నిజానికి ప్రజలు అవేవీ నమ్మరు. అప్పటి పరిస్థితులను బట్టి తాము ఎవరికి ఓటు వేయాలో వారికే వేస్తారు. అధికారంలో ఉన్న పార్టీపై కోపం ఉంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీని ఎంచుకుంటారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇదే చేశారు. జగన్‌రెడ్డి పాలనలో దిమ్మ తిరిగి బొమ్మ కనపడటంతో 164 సీట్లలో కూటమిని గెలిపించి, జగన్‌రెడ్డికి 11 సీట్లే ఇచ్చారు. ప్రజల తీర్పు ఈ విధంగా ఉండబోతోందని చంద్రబాబుగానీ, జగన్‌రెడ్డిగానీ ఊహించలేదు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఆరాటంతో ప్రజలు కోరుకోకపోయినా చంద్రబాబు అనవసర వాగ్దానాలు చేశారు. అయితే ప్రజలు వాటిని నమ్మి ఆయన పార్టీకి ఓట్లు వేయలేదు. 2019 ఎన్నికల్లో నమ్మి అధికారం కట్టబెడితే జగన్‌రెడ్డి అరాచకంగా పాలించారన్న కోపంతోనే ప్రజలు కూటమికి కనీవినీ ఎరుగని మెజారిటీ ఇచ్చారు. ఈ వాస్తవాన్ని విస్మరించి, హామీలు అమలుచేయనందుకు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుకోవడం విడ్డూరంగా ఉంది. అవినీతి ఆరోపణలపై కొంత కాలం జైలు జీవితం గడిపిన జగన్‌రెడ్డి తనవలే మిగతా నాయకులు కూడా జైలు జీవితం గడపాలని కోరుకుంటున్నట్టు ఉంది. అందుకే కాబోలు, తాను అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబును తాడూ బొంగరం లేని స్కిల్ కేసులో జైల్లో పెట్టించారు.

## జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్విభజన సరికాదు: తలసాని

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్విభజన ముసాయిదాపై భారత రాష్ట్ర సమితి అభ్యంతరాలు వ్యక్తం చేసింది. కొత్త డివిజన్ల ఏర్పాటు, వార్డుల విభజన ముసాయిదాలో లోపాలు ఉన్నాయంటూ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో పలువురు పార్టీ నేతలు జీహెచ్‌ఎంసీ కార్యాలయానికి వెళ్లి.. కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్ల పునర్విభజనలో తప్పిదాలను సరి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తలసాని మీడియాతో మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ డివిజన్ల విభజన గందరగోళంగా చేశారని విమర్శించారు. డివిజన్ల పునర్విభజనలో తొందరపాటు ఎందుకని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా డివిజన్లు విభజించడం తప్పు అని అన్నారు.

## నరసాపురం-చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

నరసాపురం: నరసాపురం- చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. నరసాపురం స్టేషన్ నుంచి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ జెండా ఊపి రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు, బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి, ఇతర అధికారులు పాల్గొన్నారు. చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ నరసాపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయలుదేరే 'వందేభారత్' రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, తెనాలి స్టేషన్ల మీదుగా విజయవాడకు 11.40కి చేరుతోంది. ఇకపై ఈ రైలు గుడివాడ, భీమవరం మీదుగా నరసాపురం వరకు సర్వీసులందించనుంది.

## తిరుమలలో ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

మొదటి పేజీ తరువాయి

**సౌకర్యాలపై భక్తులతో ఆరా**

తిరుమల, తిరుమలలో టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆకస్మిక తనిఖీలు చేశారు. సామాన్యభక్తులు ఉచిత వసతి పొందే పీఏసిలలో ఛైర్మన్ తనిఖీలు చేశారు. లాకర్లు, కళ్యాణకట్ట, భోజనశాలలో క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. సౌకర్యాలపై భక్తుల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. దాత మంతెన రామలింగరాజు సహకారంతో త్వరలో మరింత అత్యాధునిక సౌకర్యాలతో టీటీడీ పీఏసిలను తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వైకుంఠద్వార దర్శనాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయని తెలిపారు. మొదటి మూడురోజులకు ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా టోకన్లు కేటాయించామని పేర్కొన్నారు. మిగతా 7 రోజులు సామాన్యభక్తులు ఎలాంటి టోకన్లు లేకపోయినా సర్వదర్శనం ద్వారా వైకుంఠద్వార దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల పై ప్రత్యేక దృష్టి పెట్టమని తెలిపారు. రేపు 50 అజెండా ఆంశాలపై పాలకమండలి సమావేశం జరగనుందని తెలిపారు. భక్తుల రద్దీ ఉన్న ప్రదేశాలలో ఏర్పాట్లు, సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తానని అన్నారు. ఇటీవల 9 కోట్ల రూపాయలు దాత విరాళంగా అందజేశారని తెలిపారు. ఆలయ ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో టీటీడీ స్వయంగా దివ్యవృక్షాల పెంచాలను భావిస్తుందని, పలమనేరులోని టీటీడీ గోశాల ఆవరణ వృక్షాల పెంపుదలకు అనువైన స్థలంగా గుర్తించామని తెలిపారు. దివ్యవృక్షాల ప్రాజెక్టు పై రేపు జరగబోయే పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఏడు నెలలకు అవసరాలకు సరిపడా బ్లేడులను ప్రముఖ బ్లేడు తయారీ సంస్థ 17వ తేదీ విరాళంగా అందజేయనున్నారని తెలిపారు.

## హయత్‌నగర్ వద్ద రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ కాలనీ వద్ద తన తండ్రి పాండుతో కలిసి రోడ్డు దాటుతుండగా అతివేగంతో వచ్చిన కారు వారిని ఢీకొట్టింది. తీవ్రగాయాలపాలైన ఐశ్వర్య, పాండును ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఐశ్వర్య మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం పాండును వేరే ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఐశ్వర్య మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు.

## విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి



చిలకలూరిపేట: విద్యార్థులకు ఇచ్చిన మాటను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సొంత నిధులతో చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లు, అవసరమైన ఇతర ఫర్నిచర్‌ను అందించారు. పవన్ తరఫున పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాఠశాల యాజమాన్యానికి కంప్యూటర్లు, పుస్తకాలను అందజేశారు. ఈ నెల 5న జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాఠశాలకు కంప్యూటర్లు, గ్రంథాలయానికి పుస్తకాలు ఇస్తానని పవన్ మాట ఇచ్చారు. పది రోజుల్లోనే ఆ మాటను నిలబెట్టుకున్నారు. దీనిపై విద్యార్థులు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## గాయకుడు బాలు అందరివాడు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (÷ాఖ అఠజీసజీని) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతోపాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

## ఢిల్లీలో తీవ్ర పొగమంచు

మొదటి పేజీ తరువాయి

పలు విమాన సర్వీసుల్లో అంతరాయం..

మరోవైపు పొగమంచు కారణంగా ఢిల్లీ విమానాశ్రయం నుంచి వెళ్లే పలు విమాన సర్వీసుల్లో ఆలస్యం నెలకొన్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇండిగో, ఎయిరిండియా వంటి పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీలు జారీ చేశాయి. విమానాశ్రయంలో దృశ్యగోచరత తగ్గడం వల్ల పలు విమానాలు రద్దు కాగా.. మరికొన్ని ఆలస్యమయ్యాయని తెలిపాయి. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవడం కోసం తమ వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని ప్రయాణికులకు సూచించాయి. ఆలస్యం వల్ల కలిగిన అసౌకర్యానికి ప్రయాణికులకు క్షమాపణలు తెలిపాయి. ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నామన్నాయి.

## దేవుడికి విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలా?: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

దేవుని విశ్రాంతి వేళల్లో ప్రత్యేక పూజలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకే బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

**సామాన్యులకు 'న్యాయం' భారం కారాదు**

దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది.ఆలయ నిర్వహణ కమిటీ, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## గంగమ్మ నెత్తిన 'కనిపించని శత్రువు'.. భయపెడుతోన్న అమెరికా అణు డివైజ్..!

మొదటి పేజీ తరువాయి

హిమాలయ శిఖరంపై కొన్ని దశాబ్దాల క్రితం సమాధైన ఓ 'అణు రహస్యం' మళ్లీ భయాన్ని రేకెత్తిస్తోంది. నందా దేవి పర్వత శిఖరాన 60 ఏళ్ల క్రితం వదిలేసి వెళ్లిపోయిన అణు ధార్మిక పరికరం.. గంగా నది కి ముప్పుగా మారింది. దీనిపై భాజపా ఎంపీ నిషికాంత్ దూబే చేసిన పోస్ట్‌తో ఈ విషయం తెరపైకి వచ్చింది. ఇంతకీ ఏంటా రహస్యం ? ఎందుకీ ఆందోళన..?

**చైనాపై నిఘా కోసం..**

1960ల్లో ప్రచ్ఛన్న యుద్ధం సమయంలో చైనా ప్రారంభించిన అణు కార్యక్రమంపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో డ్రాగన్‌పై నిఘా పెట్టేందుకు అమెరికా సీఐఏ, భారత ఇంటెలిజెన్స్ బ్యూరో ఓ కోవర్ట్ మిషన్‌ను చేపట్టాయి. అందులో భాగంగా భారత్‌లో రెండో అత్యంత ఎత్తయిన నందా దేవి శిఖరంపై అణు ధార్మికత కలిగిన వినికిడి పరికరాన్ని అమర్చేందుకు ప్రయత్నాలు చేశాయి. ఈ పరికరం రేడియోఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్ జనరేటర్ ఆధారంగా పనిచేస్తుంది. దీనికి కిలోల కొద్దీ ప్లూటోనియం అవసరం. సరిహద్దు వెంబడి చైనా క్షిపణి, అణు పరీక్షలపై నిఘా ఉంచే సెన్సార్లకు ఇది శక్తినిస్తుంది.

ఈ పరికరాన్ని నందాదేవి శిఖరంపైకి తీసుకెళ్లేందుకు భారత నేవీ అధికారి మన్మోహన్ సింగ్ కోహ్లీ నేతృత్వంలోని బృందం.. అమెరికా బృందంతో కలిసి పనిచేసింది. వీరంతా కలిసి ఈ శిఖరం నాలుగో క్యాంప్ వరకు ఆర్‌టీజీ జనరేటర్, ఆంటెనా, ఏడు ప్లూటోనియం క్యాప్సుల్స్, రెండు ట్రాన్స్‌రిసీవర్ సెట్లను తీసుకెళ్లారు. అక్కడి నుంచి షేర్పాల సాయంతో శిఖరంపైకి తీసుకెళ్లాలనుకున్నారు. అయితే, మంచు తుపాను కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో నాలుగో క్యాంప్ వద్ద పరికరాలను ఉంచి నాడు ఈ బృందాలు వెనుదిరిగాయి. ఆ మరుసటి ఏడాది భారత బృందం తిరిగి అక్కడకు వెళ్లి చూడగా.. ఆ పరికరం కన్పించలేదు. మంచు తుపానులో అది కొట్టుకుపోయి ఉండటమో లేదా మంచులో కూరుకుపోయి ఉంటుందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ శిఖర ప్రాంతంలో న్యూట్రాన్ డిటెక్టర్లతో గాలించినా.. ప్లూటోనియం జాడ దొరకలేదు. అప్పటి నుంచి ఈ డివైజ్ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ పరికరంలోని ప్లూటోనియం పీయూ-239.. నాగసాకిపై ప్రయోగించిన అణుబాంబులో ఉపయోగించిన ప్లూటోనియంలో మూడోవంతుకు సమానమని చెబుతారు.

**ఏంటీ ఆర్‌టీజీ..**

రేడియోఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్ జనరేటర్ అనేది రేడియోధార్మిక పదార్థం నుంచి వెలువడే వేడిని ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే పరికరం. దీన్ని సాధారణంగా అంతరిక్ష ప్రయోగాలు లేదా సోలార్ పవర్ పనిచేయని మారుమూల ప్రాంతాల్లో విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తారు. ఇది చాలా శక్తిమంతమైనది. కొన్ని దశాబ్దాల పాటు విద్యుత్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంటుంది. అయితే, ఇది అణు బాంబు తరహాలో పేలేది కాదు. అయితే, ఒకవేళ ఈ పరికరం దెబ్బతింటే మాత్రం.. దాని నుంచి వెలువడే రేడియేషన్ చాలా ప్రమాదకరంగా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

గత కొన్నేళ్లుగా అమెరికా, భారత్ సెర్చ్ బృందాలు ఈ పరికరం కోసం గాలిస్తున్నప్పటికీ.. ఆ ప్రయత్నాలు ఫలించలేదు. దానికి ఏమైందనే విషయంపైనా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ పరికరం హార్డ్‌వేర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని ఉంటారనే ప్రచారం కూడా ఉంది. అయితే, ఇప్పటికీ నందా దేవి శిఖరంపై మంచులో కూరుకుపోయి ఉంటుందనే అనుమానాలే ఎక్కువగా ఉన్నాయి. 1978లో భారత అటామిక్ ఎనర్జీ కమిషన్ దీనికి సంబంధించి ఓ నివేదిక ఇచ్చింది. స్థానిక నదీ జలాల్లో ప్లూటోనియం కలిసినట్లు ఆనవాళ్లు లేవని అందులో పేర్కొంది. అయితే, ఆ పరికరం కచ్చితంగా ఏ ప్రాంతంలో ఉందనే విషయాన్ని మాత్రం అందులో ప్రస్తావించలేదు.

**గంగమ్మ పుట్టినింట అణు భయం..**

నందా దేవి హిమనీనదాల నుంచే రిషి గంగా, ధౌలీగంగా నదులు జన్మిస్తాయి. ఈ రెండూ అలకనంద, భాగీరథిలో కలుస్తాయి. అనంతరం గంగా నదిగా వ్యవహరిస్తాం. ఈ నదీ జలాలు మన దేశంలో కోట్లాది మందికి జీవనాధారం. విశ్లేషకుల అంచనాలు నిజమై.. ప్రస్తుతం ఆర్‌టీజీ పరికరం మంచు ఫలకల కింద చాలా లోతులో సమాధి అయి ఉంటే.. దాని వల్ల తక్షణమే ముప్పు కలిగే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. కానీ, కాలక్రమేణా ఆ పరికరం దెబ్బతిని.. అందులోని రేడియోధార్మిక పదార్థాలు వాతావరణంలో కలిస్తే మాత్రం.. నదీజలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. ఇందుకు చాలా తక్కువ అవకాశం ఉన్నప్పటికీ.. అది జరిగితే మాత్రం ప్రభావం తీవ్రంగా ఉంటుందని పర్యావరణవేత్తలు అంచనా వేస్తున్నారు. హిమనీనదాలు కరుగుతుండటం, వరదల వంటి విపత్తులు, పర్యావరణపరంగా సున్నితంగా ఉండే ప్రాంతాల్లో సైనిక, అణు కార్యకలాపాలు పెరగడం వంటి అంశాలు.. ఈ 'అణు రహస్యం'పై భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి.

## ఆల్విన్ కాలనీ ఫేస్ 1 ఫేస్ 2 ను కలిపి కొత్త డివిజన్ గా ఏర్పాటు చేయాలి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ డివిజన్లోని ఫేస్1, ఫేస్ 2ను కలిపి నూతన డివిజన్ గా ఏర్పాటు చేయాలని కంటెస్టెడ్ కార్పొరేటర్ బల్గూరి రంగారావు స్థానిక నేతలతో కలిసి సోమవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతిని అందిస్తూ విజ్ఞప్తి చేశారు. ఇటీవల డివిజన్ల విభజనలో భాగంగా ఆల్విన్ కాలనీ 246 డివిజన్ గా ఏర్పాటు చేశారు. అయితే ఆల్విన్ కాలనీకి సంబంధించిన ఫేస్ 1 ఇతర డివిజన్లో కలపగా, పేస్2ను మాత్రం ఆల్విన్ కాలనీ డివిజన్లో ఉంచారు అన్నారు. అయితే ఫేస్ వన్ ఫేస్ టు లతో కలిపి ఆల్విన్ కాలనీ డివిజన్ గా ఏర్పాటు చేయడం ద్వారా పౌర సేవలు సమానంగా అందడంతో పాటుగా పరిపాలన సులభతరంగా మారుతుందని కమిషనర్ కు వివరించారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ ఫేస్ టు లను ఒకే డివిజన్లో ఉండేలా చూడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సంపత్ రెడ్డి , కృష్ణ గౌడ్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి నియోజకవర్గ డివిజన్ల హద్దుల్లో తగిన మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం ఉంది... బిజెపి శ్రేణులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలోని డివిజన్ల విభజనకు సంబంధించిన గెజిట్ను విడుదల చేసిన నేపథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కొన్ని వార్డుల భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డివిజన్ల హద్దుల్లో తగిన మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని వారి కార్యాలయంలో కూకట్పల్లికి చెందిన బిజెపి శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా సంబంధిత డివిజన్లు, పోలింగ్ బూత్ల పూర్తి వివరాలను తెలియజేస్తూ, కూకట్పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మాధవరం కాంతారావు, కూకట్పల్లి నియోజకవర్గ కన్వీనర్ శ్రీకర్ రావు, అలాగే నియోజకవర్గంలోని ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ముగింపు సమయం వరకు - నిశ్శబ్ద కాలం అమలు ....

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**తెలుగు వెలుగు: (డిసెంబర్ -15)**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో... ఈ నెల 17వ తేదీన పోలింగ్ సందర్భంగా... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు... పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం ఒకటి గంటల వరకు నిశ్శబ్ద కాలం అమలు అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో మూడవ విడత, పరిగి మండలం, కుల్క చెర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ మండలా ల లో జరిగే ఎన్నికల సందర్భంగా... ఈ నెల 17 వ తేదీన పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో, పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 15 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి 17.12.2025 మధ్యాహ్నం 1:00 గంటల వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది తెలిపిన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించిన్నట్లు తెలిపారు.
ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించ రాదన్నారు. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా, సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు.
ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 %-% సెక్షన్ 214 (2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## విస్తృత సేవలకు 5 జీ మొబైల్స్: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
రాష్ట్రంలో అంగన్వాడీ సేవలను మరింత పారదర్శకంగా విస్తృతం చేసేందుకు 5 జీ మొబైల్స్ ను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ అంగన్వాడీ కేంద్రాల్లో అటెండెన్స్ నమోదు,సర్వే, స్టాక్స్ ఆన్లైన్ చేసేందుకు అంగన్వాడీ సూపర్వైజర్, టీచర్లకు మంజూరైన 5 జీ మొబైల్స్ (278) పంపిణీని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), మేడపాటి సత్యనారాయణ రెడ్డి (అన్నవరం), బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై ఉధృత పోరాటాలు.

**- సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.**
**- లేబర్ కోడ్స్ తో కార్మికులకు బానిస రోజులు.**
**- సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్.**



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ :15**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉధృత పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ తో కార్మికుల స్థితిగతులు బానిసలుగా మార్చడానికి కుట్ర జరుగుతుందని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేస్తుందని వీటిని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఈరోజు సీఐటీయూ అఖిలభారత మహాసభలో జయప్రదం కోరుతూ వాడ వాడల కార్మికుల ఇళ్ల వద్ద పరిశ్రమలు అడ్డాల వద్ద జెండా ఆవిష్కరణలు నిర్వహించిన సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను పూర్వపు బానిస వ్యవస్థలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని వీటిని కార్మికుల ప్రజలు వ్యతిరేకించితిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖ నగరంలో జరిగే CITU అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా వచ్చే ప్రతినిధులు, నాయకులు రాబోయే మూడు సంవత్సరాలకు పోరాట కార్యక్రమాన్ని నిర్దేశించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. వివిధ పరిశ్రమల్లో, ఇండ్ల వద్ద జరిగిన కార్యక్రమాల్లో యూనియన్ల ప్రధాన కార్యదర్శులు నరేష్, మహేశ్వర్, సందీప్ రెడ్డి, వంశీ, భాగేశ్వర్, కిరణ్, బాలు, కుమార్, చంటి, రాణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఫిర్యాదు చేసిన మహేష్ యాదవ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
హఫీజ్పేట్%-%మదీనాగూడ డివిజన్స్ పరిధిలో పారిశు ద్ధ్యం, రోడ్లు, వీధి లైట్ల సమస్యల పై అధికారులకు ప్రజావాణి లో వినతి %-%బిజెపి నాయకులు బోయిని మహేష్ యాదవ్
మదీనాగూడ / హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ బస్తి ప్రాంతాల్లో నెలకొన్న పారిశుద్ధ్యం, రోడ్లు, వీధి లైట్లు మరియు పార్కుల నిర్వహణ సమస్యల పై బిజెపి రాష్ట్ర నాయకులు బోయిని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు.
హుడా కాలనీ, శాంతినగర్, గంగారం, సుభాష్ నగర్, ఇంజనీర్స్ ఎంక్లేవ్, ఆర్టీసీ కాలనీ, మదీనాగూడ విలేజ్, రామకృష్ణ నగర్, మంజీరా పైప్లైన్ రోడ్ తదితర ప్రాంతాల్లో నత్తనడకన సాగుతున్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట్ల కొత్త రోడ్లకు టెండర్లు పిలిచి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.






అలాగే చెత్త ఆటోలు సక్రమంగా రాకపోవడం వల్ల చెత్త కుప్పలు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, క్రమం తప్పకుండా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వీధి లైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని, లైట్లను నిరంతరం తనిఖీ చేసి వెంటనే రిపేర్ చేయాలని సూచించారు. పార్కుల నిర్వహణలో పారదర్శకత పాటించి, లైటింగ్ నిర్వహణ బాధ్యతలను అలాగే పై తెలిపిన సమస్యలన్నిటిని సమర్థవంతంగా చేపట్టాలని చందానగర్ డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు ద్వారా తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి సీనియర నాయకులు రమణయ్య, పవన్, సత్యనారాయణ రాజు, సురేష్ కురుమ,పాలం రామ్ రెడ్డి రామచందర్ రెడీ శ్రీనివాస్, శివ చందు, కుమార్, మల్లేషన్న, రమేష్, దేవేందర్ దాస్ తదితరులు పాల్గొన్నారు

## వార్డుల పునర్విభజనపై జోనల్ కమిషనర్కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వార్డుల పునర్విభజనపై జోనల్ కమిషనర్కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జీహెచ్ఎంసీ పునర్వభజనలో కొన్ని డివిజన్లకు సంబంధించి ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరుతూ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్కు కాంగ్రెస్ నేతలు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్య పరిష్కారమయ్యేందుకు పై అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, లక్ష్మయ్య, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎండీ హుస్సేన్, డివిజన్ అధ్యక్ష్యులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, రాము, ఫణింద్ర కుమార్, చిటుకోరి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ స్థానం సాధించిన జట్లకు బహుమతి ప్రధానం




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
రాజమహేంద్రవరం డివిజన్ ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో గోకవరం మండలం ప్రథమ స్థానం సాధించగా రాజమహేంద్రవరం అర్బన్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. సెమీ ఫైనల్లో రాజానగరం జట్టుపై రాజమహేంద్రవరం మండలం విజయం సాధించి ఫైనల్ కు చేరుకోగా రెండో సెమీ ఫైనల్ మ్యాచ్లో రంగంపేట జట్టుపై గోకవరం జట్టు విజయం సాధించి ఫైనల్ కి చేరుకుంది. రాజమండ్రి డివిజన్ టీచర్స్ గేమ్స్ లో విజేతగా నిలిచిన మెన్ క్రికెట్ ప్రథమ స్థానాలు సాధించిన జట్లకు తహసీల్దార్ అనిల్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి నల్లమిల్లి సత్తిరెడ్డి,తూ.గో.జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కెవి రమణా రావు విజేతలకు బహుమతులు అందజేసినట్లు రాజమహేంద్రవరం డివిజన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పులగం వెంకటరెడ్డి, ఎంఈఓ దొర, అనపర్తి మండల స్పోర్ట్స్ కో ఆప్టెడ్ మెంబర్ గొలుగూరి రామ భాస్కర్ రెడ్డి, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ టివివి ఎస్ రాఘవరెడ్డి, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అల్గోల్ గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు నూతన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి.



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ :15**
అల్గోల్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సొంతం చేసుకుని విజయాన్ని అందుకున్న జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామ నూతన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలిచ్చిన అధికారం బాధ్యతతో కూడుకున్నదని గుర్తు చేశారు. గ్రామాల్లో శాంతి, సమైక్యత, పరస్పర గౌరవం నెలకొల్పుతూ అన్ని వర్గాలను కలుపుకొని ఆదర్శవంతమైన అభివృద్ధి చేస్తానని. గ్రామాల్లో ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం - ఎస్ఐ శ్రీను నాయక్

**మృతదేహం అనపర్తి ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలింపు**



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
అనపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల వజ్ర కాంప్లెక్స్ వద్ద గుర్తు తెలియని పురుషుడు మృతదేహం ఉందని వయసు 50-55 మధ్య ఉండవచ్చని అనపర్తి ఎస్ ఐ శ్రీను నాయక్ తెలిపారు. సోమవారం రెండు గంటల సమయంలో స్థానికుల నుండి సమాచారం అందగా అక్కడకు చేరుకుని విచారణ చేపట్టినప్పటికీ ఎటువంటి వివరాలు తెలియలేదని ఆయన చెప్పారు. అయితే మూడు రోజుల నుండి రైల్వే స్టేషన్ సమీపంలో గల షాపుల వద్ద తిరుగుతూ భిక్షాటన చేసుకుంటూ రాత్రి సమయంలో వజ్ర కాంప్లెక్స్ బయట పడుకునేవాడని తెలిసినట్టు ఎస్ ఐ శ్రీను నాయక్ తెలిపారు. మృతదేహాన్ని అనపర్తి ఏరియా ఆసుపత్రి మార్చురీ లో ఉంచడం జరిగిందని మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా బంధువులు అనపర్తి పోలీస్ స్టేషన్ లో కానీ ఫోన్ నెంబర్ 94407 96590 నెంబర్ కు ఫోన్ కానీ చేయాలని ఎస్ ఐ శ్రీను నాయక్ తెలిపారు.

## యాసింగికి సనిపడా యూరియా

జిల్లాలో ప్రస్తుతం యాసంగి సీజన్ పంటల సాగుకు సరిపడా యూరియా, ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. యూరియా కోసం రైతులు రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. అలాగే దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. సోమవారం డిచ్పల్లి మండలం సుద్దులం సహకార సంఘం ఎరువుల గోదామును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులతో మాట్లాడిన కలెక్టర్.. ఎరువుల పంపిణీపై ఆరా తీశారు. యాసంగి సీజన్కు సంబంధించి జిల్లాకు 32 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, క్రమం తప్పకుండా ఎరువుల స్టాక్ జిల్లాకు వస్తోందని కలెక్టర్ తెలిపారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రారంభించిన బౌద్ధ మత మార్పిడి ఉద్యమం

## - భారతదేశ చరిత్రలో డిసెంబర్ 16తేదీ ఒక మైలురాయి

**తెలుగు వెలుగు డిసెంబర్ 15**

భారతదేశ సామాజిక చరిత్రలో 1956 డిసెంబర్ 16 ఒక కీలక మలుపు. ఈ రోజు, భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, మానవ గౌరవం, న్యాయపరమైన సమాజ నిర్మాణానికి జీవితాంతం అంకితమైన మహానాయకుడు డా. బి.ఆర్. అంబేద్కర్ గారు ప్రారంభించిన బౌద్ధ మత మార్పిడి ఉద్యమం దేశవ్యాప్తంగా ఒక సంఘటిత సామాజిక ఉద్యమ రూపం దాల్చింది. ఇది కేవలం మత మార్పిడి సంఘటనగా కాకుండా, శతాబ్దాలుగా కొనసాగిన కుల ఆధారిత అణచివేతకు వ్యతిరేకంగా సాగిన సైద్ధాంతిక, నైతిక, రాజకీయ విప్లవంగా చరిత్రలో స్థానం సంపాదించింది.



భారత సమాజంలో కుల వ్యవస్థ ఒక సామాజిక నిర్మాణంగా మాత్రమే కాకుండా, మానవ హక్కులను నిరాకరించే వ్యవస్థగా వేల ఏళ్లుగా కొనసాగింది. అస్పృశ్యత, సామాజిక బహిష్కరణ, విద్యా%-%ఆర్థిక అవకాశాల నిరాకరణ వంటి అన్యాయాల్ని అంబేద్కర్ గారు వ్యక్తిగతంగా అనుభవించారు.

ఈ అనుభవాలే ఆయనను కేవలం సంస్కరణవాదిగా కాకుండా, వ్యవస్థాత్మక మార్పును కోరుకునే సామాజిక తత్త్వవేత్తగా తీర్చిదిద్దాయి.

హిందూ మతంలోని శాస్త్రాలు కుల వ్యవస్థకు నైతిక సమర్థన కల్పిస్తున్నాయని, అటువంటి వ్యవస్థలో సమానత్వం సాధ్యం కాదని అంబేద్కర్ గారు తన రచనల్లో (కుల నిర్మూలనా వంటి గ్రంథాల్లో) స్పష్టంగా విశ్లేషించారు. అందుకే ఆయన "హిందువుగా పుట్టినందుకు బాధపడను, కానీ హిందువుగా చనిపోను" అని ప్రకటించారు. ఈ ప్రకటన ఒక వ్యక్తిగత నిర్ణయం కాదు ఇది ఒక సామాజిక ఉద్యమానికి సంకేతం.

డా. అంబేద్కర్ బౌద్ధ మతాన్ని ఎంపిక చేయడం వెనుక లోతైన తాత్విక కారణాలున్నాయి. ఆయన దృష్టిలో బౌద్ధ ధర్మం

కులం, జన్మ ఆధారిత అసమానతలను తిరస్కరించే ధర్మం,

తార్కిక ఆలోచన , కరుణ , నైతికత ,ఆధారంగా నిలిచిన జీవన తత్వం,

మానవ గౌరవాన్ని కేంద్రంగా ఉంచిన సామాజిక తత్వం,

అంబేద్కర్ గారి ప్రకారం, బౌద్ధం ఒక



మతం కంటే ఎక్కువగా %-% ఒక సామాజిక ప్రజాస్వామ్య సిద్ధాంతం. "మనిషి విలువ అతని పుట్టుకతో కాదు, అతని ఆలోచనలతో నిర్ణయించబడుతుంది" అనే బుద్ధుడి బోధనలు, అంబేద్కర్ సామాజిక న్యాయ తత్వానికి సహజ విస్తరణగా నిలిచాయి.

1956 అక్టోబర్ 14న నాగ్‌పూర్ దీక్షాభూమిలో డా. అంబేద్కర్ స్వయంగా బౌద్ధ మతాన్ని స్వీకరించి, లక్షలాది అనుచరులకు దీక్ష ఇచ్చారు. ఈ సంఘటన భారత చరిత్రలోనే అతిపెద్ద స్వచ్ఛంద మత మార్పిడి ఉద్యమంగా గుర్తింపు పొందింది.

అయితే, డిసెంబర్ 16, 1956 నుంచి ఈ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా సంఘటితంగా విస్తరించేందుకు కార్యాచరణ మొదలైంది. అందువల్ల డిసెంబర్ 16ను బౌద్ధ మత మార్పిడి ఉద్యమానికి వ్యవస్థీకృత ప్రారంభ దినంగా చరిత్ర పరిగణిస్తుంది.

ఈ ఉద్యమం వల్ల భారత సమాజంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి.

కుల వివక్షకు వ్యతిరేకంగా స్పష్టమైన సిద్ధాంతాత్మక ప్రతిఘటన

విద్య, సంఘటిత పోరాటం, రాజకీయ చైతన్యం వైపు దళిత%-%బహుజన సమాజం అడుగులు,

ఆత్మగౌరవం, స్వాభిమాన భావన బలపడటం,

అంధ విశ్వాసాలకు బదులుగా శాస్త్రీయ దృక్పథం విస్తరణ,

ఇది భారత ప్రజాస్వామ్యానికి సామాజిక లోతును అందించిన ఉద్యమంగా కూడా విశ్లేషించబడుతుంది.

నేటి భారతదేశంలో ఇంకా కుల వివక్ష, సామాజిక అసమానతలు కొనసాగుతున్న సందర్భంలో, అంబేద్కర్ ప్రారంభించిన బౌద్ధ మత మార్పిడి ఉద్యమం ప్రాసంగికత మరింత పెరిగింది.

"విద్యావంతులుగా మారండి, సంఘటితంగా ఉండండి, అన్యాయానికి ఎదురు నిలబడండి" అనే అంబేద్కర్ సందేశం ౹ నేటి యువతకు, సామాజిక ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

డిసెంబర్ 16 %-% బౌద్ధ మత మార్పిడి ఉద్యమ ప్రారంభ దినాన్ని స్మరించుకోవడం అంటే, డా. అంబేద్కర్ కలగన్న కులరహిత, సమానత్వభరిత, మానవీయ భారత సమాజ నిర్మాణానికి మళ్లీ నిబద్ధత ప్రకటించడమే.

ఈ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడం మీడియా, మేధావులు, విద్యాసంస్థలు, యువత నాయకులపై ఉన్న చారిత్రక బాధ్యత."జై భీం"

# బంగారం ధర పెరగడంతో భాగస్వాముల మధ్య గొడవలు.

**- సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో విజయ్ కుమార్ పై కేసు నమోదు.**

**తెలుగు వెలుగు , చైతన్యపురి :**

బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతుండడంతో భాగస్వాముల మధ్య గొడవలు జరిగి సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసుకునే వరకు వచ్చింది.

వివరాల్లోకి వెళితే కర్మన్ ఘాట్ లోని ఎల్ ఎన్ ఎస్ జ్యువలరీ దుకాణంలో మొత్తం 9 మంది పార్ట్నర్స్ గా ఏర్పడి వ్యాపారం ప్రారంభించారు.ఇందులో అబిడ్స్ లోని ఆనంద్ జ్యువెలర్స్ యజమాని గంగా విజయ్ కుమార్ తన కోడలు లావణ్య పేరిట ఒక భాగస్వామిగా ఉన్నాడు. గోల్డ్ బిజినెస్ పార్ట్నర్లుగా ఉన్న గంగా విజయ్



కుమార్, తన కోడలు గంగా లావణ్యలు తమ వాటాను మరో పార్ట్నర్ అల్లంపల్లి శ్రీనివాస్ కు బంగారం 10 గ్రాముల ధర ఒక లక్ష రూపాయలు ఉన్నపుడు లీగల్గా తన షేర్ అమ్ముకున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన డబ్బులు తీసుకున్నప్పటికీ ఇటీవల గోల్డ్ రేటు 10 గ్రాముల ధరరూ.1.35 లక్షలు పెరగడంతో డబ్బులు తిరిగి చెల్లిస్తామని కానీ రిజిస్ట్రేషన్ చేయబోమంటూ షేర్ విక్రయించిన ఆనంద్ జ్యువెలర్స్ యజమాని విజయ్ కుమార్ , అతని కోడలు లావణ్య తిరకాసు పెట్టడంతో ఇక్కడ గొడవ ముదిరింది. దీంతో షేర్ కొనుగోలు చేసిన బాధితుడు అల్లంపల్లి శ్రీనివాస్ సరూర్ నగర్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు ఆనంద్ జ్యువెలర్స్ యజమాని గంగా విజయ్ కుమార్ అతని కోడలు ఎల్ఎన్ఎస్ లో భాగస్వామిగా ఉన్న గంగా లావణ్యపై బిఎన్ఎస్ చట్టం కింద 316(2), 318(4), 351(2) r/w 3(5) సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనంతరం బాధితుడు అల్లంపల్లి శ్రీనివాస్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. మా జ్యువలరీ దుకాణంలో భాగస్వామిగా ఉన్న గంగా విజయకుమార్ అతని కోడలు గంగా లావణ్యలు గత ఐదు నెలలుగా నేను వెళ్ళిపోతానని చెప్పి తన షేర్ మాకు విక్రయించగా తాను కనుగోలు చేసి రూ.4.50 కోట్లు లీగల్ గా అతనికి చెల్లించినట్లు

తెలిపారు. డబ్బులన్ని ముట్టిన తర్వాత ఇప్పుడు లాయర్ ద్వారా నోటీసులు పంపించి మనోవేదనకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు తనకు న్యాయం చేయాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు

చేస్తున్నట్లు సరూర్ నగర్ పోలీసులు తెలిపారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**- మొక్కులు చెల్లించుకుని, స్వామివారి దర్శనం**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సమ్మక్క %-%సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు ఆలయానికి రాగానే ముందుగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, అనంతరం అభిషేకాలు, అన్నపూజ, చండీ హెూమం, నిత్య కళ్యాణం, సత్యనారాయణ వ్రతం వంటి వివిధ పూజలు, వ్రతాలు నిర్వహించి స్వామివారి సేవలో తరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రమాదేవి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. కోడె క్యూ లైన్లు, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం, తాగునీటి సదుపాయాలు, ఆలయ ప్రాంగణంలోని ఇతర



ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా భక్తులకు ముఖ్యమైన సూచనలు చేశారు. కోడె మొక్కులు చెల్లించే సమయంలో కోడెపై కుంకుమ చల్లరాదని, కళ్ళల్లో పడుతుందని హానికరమని తెలిపారు. అలాగే పువ్వులను దారంతో కట్టి కోడె మెడలో వేయడం వల్ల, ఇతర కోడెలు వాటిని తినే సందర్భంలో ఆ దారం పేగుల్లో చుట్టుకుని



ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని భక్తులు గమనించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన సత్రాన్ని పరిశీలించి భక్తులతో అన్నదానం ఏవిధంగా ఉందనేది అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఏఈఓ శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, పరిశీలకులు ఎడ్ల శివసాయి, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# జోగిపేటలో అయ్యప్ప మల్లెకి సేవలో..అభరణాల ఊరేగింపు







**తెలుగు వెలుగు సంగారెడ్డి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణ కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపును, స్వామివారి పల్లకి సేవతో పాటు సోమవారం శోభయాత్ర భక్తిశ్రద్ధలతో స్వాములు, భక్తులు ఎ౹తో వైభవంగా పండువగా నిర్వహించారు. స్థానిక రాజరాజేశ్వర మందిరం నుంచి ప్రారంభమైన అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు క్లాక్ టవర్, తూర్పుగౌని, శ్రీ పోచమ్మ దేవాలయం,



హనుమాన్ చౌరస్తా మీదుగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప మందిరం వరకు కొనసాగింది. అయ్యప్ప దీక్షదారులను ఆభరణాలను ఎత్తుకొని పేట తుల్లి ఆటలు, మహిళల కోలాటం, అయ్యప్ప భక్తులు శరణుఘోషల మధ్య అంగరంగ వైభవంగా జరిగిన ఆభరణాల ఊరేగింపు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. అభరణాల ఊరేగింపు అనంతరం అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించి స్వర్ణాభరణాలు అలంకరించారు. అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు .

# చందనం చెరువు అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చెయ్యాలి

## - ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి.



**తెలుగు వెలుగు , మీర్ పెట్**

చందనం చెరువు పనులు త్వరగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం చందనం చెరువును సందర్శించి పలు విషయాల పై సంబంధిత అధికారులతో చర్చించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ 2021 వ సంవత్సరం లో చెరువు అభివృద్ధికి ప్రతి పాదనలు పంపగా ప్రస్తుతం 2కోట్ల 25లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.మంజూరైన నిధుల ద్వారా చెరువు కట్ట లోపలి భాగం చుట్టూ రాళ్లతో కట్టి,బయట నుండి మున్సిపల్ డ్రైనేజీ నీళ్లు చెరువులకు రాకుండా కట్టుదిట్టం చేసే ప్రణాళిక,బాటసారులకు అనుకూల ఉండే విధంగా బాటలు తయారు చేయాలి.చెరువు చుట్టూ పచ్చని చెట్లు నాటి ,వీధి దీపాలు అమర్చాలన్నారు. చెరువు చుట్టూ ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించే విధంగా అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సునీత,విజయలక్ష్మి, అంజయ్య, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పి అండ్ టి కాలనీ నీ డివిజన్ గా ఏర్పాటు చేయాలి అని డి సి శ్రీనివాస్ కు వినతి.



**తెలుగు వెలుగు , ఎల్బీనగర్**

గడ్డిఅన్నారం డివిజన్ తో పాటు కొత్తగా పి అండ్ టి కాలనీ నీ డివిజన్ గా ఏర్పాటు చేయాలి అని సరూర్ నగర్ డి సి శ్రీనివాస్ కు కోదండరామ్ నగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డిఅన్నారం డివిజన్ లో సుమారుగా 54 వేల ఓట్లు ఉన్నాయి . ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన సరూర్ నగర్ డివిజన్ నుంచి లోని కొంత భాగం బాపు నగర్ రోడ్ నెంబర్ :1,5, పోచమ్మ బస్తి లో కొంత భాగాన్ని, చోడీ లోని కొంత భాగాన్ని ఈ డివిజన్లో చేర్చడంతో సుమారుగా 5000 ఓట్లు అదనంగా చేరాయి. ఎలక్షన్స్ ముందు కొత్త ఓటు నమోదు కూడా జరుగుతుంది దీనితో ఈ డివిజన్లో దాదాపుగా 60 వేల పైచిలుకు ఓట్లు తో అతిపెద్ద డివిజన్ ఏర్పడుతుంది.

ఈ మున్సిపాలిటీ గతంలో 2009 పి, టి కాలనీ డివిజన్ గా , గడ్డిఅన్నారం డివిజన్ గా ఉండేది. దీనిని 2014లో తిరిగి పి , టి కాలనీ డివిజన్ తీసివేసి మొత్తంగా గడ్డిఅన్నారం డివిజన్ గా మార్చారు. పాత (2009) విధానాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు రెండు డివిజనులుగా ఏర్పాటు చేసి ఒక్కొక్క డివిజన్ కి 30 నుంచి 32 వేల ఓట్లుగా వచ్చేటట్లుగా పి%ఢ%టి కాలనీ, గడ్డిఅన్నారం డివిజన్ గా ఏర్పాటు చేయవలసిందిగా కోరడం జరిగింది అని అన్నారు.

# రాజ బహుదూర్ వెంకటరామారెడ్డి భావితరాలకు ఆదర్శం

## - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



**తెలుగు వెలుగు , మీర్ పెట్**

సబ్బండ కులాలకు చేయూతనిచ్చి భావితరాలకు ఆదర్శంగా నిలిచిన మహెూన్నతమైన గొప్ప వ్యక్తి రాజ బహుదూర్ వెంకటరామారెడ్డి అనీ మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్లెలగూడ రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చందన చెరువు కట్టపై స్థాపించిన రాజ బహుదూర్ వెంకటరామారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# చెదిరిన సర్పంచ్ కల

ఐదు నెలల సర్వీస్ మిగిలి ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేసి సర్పంచ్‌గా పోటీ చేసిన ఎస్ఐ ఓడిపోయారు. తన సర్పంచ్ కలను నెరవేర్చుకోలేక పోయారు. ఈ ఘటన కోదాడ మండలంలో వెలుగుచూసింది. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన వెంకటేశ్వర్లు ఓటమి పాలయ్యారు. రెండవ విడత ఎన్నికల్లో ఆయన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన గుడిబండ గ్రామంలో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి.. రేషన్ డీలర్ అయిన నాగయ్య చేతిలో 10 ఓట్ల తేడాతో వెంకటేశ్వర్లు ఓడిపోవడం గమనార్హం. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సూర్యాపేట జిల్లా కోదాడ ఎస్సై పోస్ట్ నుంచి వెంకటేశ్వర్లు వీఆర్ఎస్ తీసుకున్నారు. కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన పులి వెంకటేశ్వర్లు కోదాడ టౌన్ లో ఎస్సైగా పని చేసేవారు.

# విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలి

» జాతీయ బాస్కెట్ బాల్ మాజీ క్రీడాకారుడు, జాతీయ కోచ్ కె. విశాల్ కుమార్





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**

విద్యార్థులు విద్యతో పాటు క్రీడలల్లో రాణించాలని జాతీయ బాస్కెట్ బాల్ మాజీ క్రీడాకారుడు, జాతీయ కోచ్ కె. విశాల్ కుమార్ అన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా చాలా ప్రయోజనాలు ఉన్నాయని, ఇది నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం మరియు పట్టుదల స్ఫూర్తిని పెంపొందించడంలో సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి లోని డిఆర్ఎస్ఐఎస్ క్యాంపస్ లో మూడు రోజులపాటు జరిగే డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ 23వ వార్షిక క్రీడా పోటీలను సోమవారం కె. విశాల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన మార్చ్ పాస్ట్ విద్యార్థుల నుండి అయన గౌరవ వందనం స్వీకరించి, క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ప్రసంగిస్తూ క్రీడలు పిల్లలను తెలివిగా చేస్తాయని. వారి మెదడు శాస్త్రీయంగా బాగా పనిచేస్తుందని, వారు విద్యాపరంగా మెరుగ్గా రాణించడానికి సహాయపడుతుందని అన్నారు. పిల్లలు క్రీడలు ఆడటానికి అనుమతించడంలో రాజీ పడొద్దని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఫిట్‌గా ఉంటారని, మంచి సమన్వయాన్ని అందించి, సృజనాత్మకంగా ఉండటం నేర్చుకుంటారని చెప్పారు. డిఆర్ఎస్ఐఎస్ డైరెక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ క్రీడలు మన జీవితాల్లో బహుముఖ, సమగ్ర పాత్ర పోషిస్తాయని, శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే కాకుండా, జీవితంలో విజయానికి కీలకమైన జట్టుకృషి, సమయ నిర్వహణ, క్రీడా స్ఫూర్తి వంటి విలువలను కూడా పెంపొందిస్తుందని అన్నారు. డిఆర్ఎస్ వంటి ఉత్తమ అంతర్జాతీయ పాఠశాలలు అత్యాధునిక క్రీడా సామాగ్రి, సదుపాయాలను కల్పించి విద్యార్థులను క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. డిఆర్ఎస్ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్ మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణ, సమయ నిర్వహణ, అభిజ్ఞా నైపుణ్యాలను ప్రోత్సహించడం ద్వారా విద్యా పనితీరును మెరుగుపరుస్తాయని అన్నారు. క్రీడల్లో విజయాలు, ఓటములు మరియు ఇతర శారీరక లేదా మానసిక ప్రయోజనాలే కాకుండా, క్రీడలు వ్యక్తులను స్థితిస్థాపకంగా, క్రమశిక్షణతో మరియు సహకారాత్మకంగా తీర్చిదిద్దుతాయని అన్నారు. క్రీడలను చూడటం ద్వారా కూడా నేర్చుకోవడానికి చాలా అమూల్యమైన పాఠాలు దొరుకుతాయని, ఇది క్రీడలు ఆడటం వాటిని సాధన చేయడంలో సహాయపడుతుందని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ హెడ్ డా. మురమళ్ళ భరత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, హాస్టల్ హెడ్ రాజేంద్ర ప్రసాద్, అడ్మిన్ హెడ్ వినోద రంజన్, తదితరులు పాల్గొన్నారు.

# కుంట కట్ట వద్ద మలుపును మరచిన అధికారులు!

» సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు





**తెలుగు వెలుగు ఎల్కతుర్తి, డిసెంబర్ 15**

ఎల్కతుర్తి మండల పరిధిలోని జీలుగుల గ్రామములో గత నెల పదిహేను రోజుల క్రితం కురిసినటువంటి వానలకు బందకుంటకట్ట రోడ్డు పై ప్రవహించడం వల్ల కొంత మేరకు కొట్టుకుపోవడం జరిగింది. కొద్ది రోజుల తరువాత కుంటకట్ట మరమ్మతులు చేశారు. కానీ మూలమలుపు వద్ద పనులు నిర్లక్ష్యంగా వదిలేశారని, ముఖ్యంగా మూలమలుపు వద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున అధికారులు సత్వర చర్యలు చేపట్టవలసిందిగా జీలుగుల గ్రామస్తులు కోరుతున్నారు.

# జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో పారదర్శకంగా నిర్వహించాలి

» జిల్లా స్థాయి సమన్వయ కమిటీ చైర్మన్/జిల్లా కలెక్టర్, స్నేహా శబరీష్



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**

జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో పారదర్శకంగా, మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి సమన్వయ కమిటీ చైర్మన్/జిల్లా కలెక్టర్, స్నేహా శబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జె.ఈ.ఈ, (మెయిన్స్) 2026లో ఎన్.టి.ఏ నేషనల్ టెస్టింగ్ ఎజన్సీ నిర్వహించనున్న జాతీయ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారతదేశంలో జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్షల సంస్కరణపై ఉన్నత స్థాయి కమిటీ సమర్పించిన నివేదికకు అనుగుణంగా, ఎన్.టి.ఏ ద్వారా పరీక్షలను పారదర్శకంగా, సజావుగా, నిష్పక్షపాతంగా మరియు సురక్షితంగా నిర్వహించడానికి రాష్ట్ర, జిల్లా అధికారులతో సంస్థాగత అనుసంధానాన్ని ఏర్పాటు చేయాలని నిర్దేశించి నందున, జనవరి 2026లో మొదటి సెషన్ జనవరి 21 నుండి 30 వరకు, రెండవ సెషన్ ఏప్రిల్ 2 నుండి 9 వరకు నిర్వహించే జె. ఈ. ఈ. (మెయిన్) 2026 పరీక్షల కోసం హనుమకొండ (జిల్లా)లోని 4 పరీక్షా కేంద్రాల ఆడిట్ నిర్వహణకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నివేదికను సమర్పించ లన్నారు. కమిటీ సభ్యులు పోలీసు శాఖ డి.సి.పి రవి, ఏసిపి నర్సింహారావు, ఎన్.టి.ఏచే నామినేట్ చేయబడిన జిల్లా నోడల్ అధికారి జవహర్ నవోదయ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి కె. శ్రీమతి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి.గిరిరాజ్ గౌడ్, ఈ డిఎమ్ శ్రీదర్, కలెక్టరేట్ పాలన అధికారి గౌరీశంకర్లు సమన్వయంతో జిల్లాకు సంబంధించి ఎన్.టి.ఏ అందించిన జాబితా ప్రకారం పరీక్షా కేంద్రాలను సందర్శించి సమగ్ర, భౌతిక అడిట్ నిర్వహించా లన్నారు. ఆడిట్ పూర్తయిన అనంతరం ఫీడ్బ్యాక్ ఫారమ్ సమర్పించా లన్నారు. జిల్లాకు సంబంధించి ఆన్లైన్లో వరంగల్ జిల్లా కేంద్రంగా పరీక్షా కేంద్రాలు హనుమకొండ జిల్లాలో ఉండటం వంటి పలు సాంకేతిక అంశాలను పరిగణలోకి తీసుకొని వాటిని నివృత్తి చేయాలన్నారు.

# మెట్టు ఎలిశమ్మ(అక్క) కుటుంబానికి చేయూత

» 25 కేజీల బియ్యం అందజేత



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**

కాంగ్రెస్ పార్టీ 47 వ డివిజన్ మహిళా నాయకురాలు మెట్టు ఎలిశమ్మ(అక్క) సునీత ఇటీవల మృతి చెందింది. ముందుగా ఎలిశమ్మ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎలిశమ్మ కుటుంబానికి సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో.. కాంగ్రెస్ పార్టీ తరఫున 25 కిలోల బియ్యం అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాజీపేట మండల పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గబ్బెట ఎల్లేష్, 47 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి శ్రీనివాస్, బాదావత్ రాము, కేశబోయిన రమేష్ కుమార్, ఎర్ర శ్రీనివాసరావు, దాసరి ఐలయ్య, రామగిరి శ్రీనివాస్,నందిపాక శంకర్, పోలిశెట్టి జార్జి, పొలిమేర గోపి, తదితరులు పాల్గొన్నారు.

# దేవునూరు ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

» గ్రామ నూతన సర్పంచ్ ఇంగే రవీందర్
» గ్రామ నూతన ఉపసర్పంచ్ రుద్రారపు సురేఖ





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**

నాపై నమ్మకం ఉంచి, తనను గెలిపించిన దేవునూరు గ్రామస్తులకు, సహకరించిన బిఆర్ఎస్ పార్టీ పెద్దలకు, పార్టీ శ్రేణులకు, నాయకులకు దేవునూరు నూతన గ్రామ సర్పంచ్ ఇంగే రవీందర్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 14న రెండో విడతలో భాగంగా.., జరిగిన సర్పంచ్ ఎన్నికలలో.. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఇంగే రవీందర్ తన సమీప అభ్యర్థి పై 7 ఓట్ల తో సర్పంచ్ గా విజయం సాధించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రుద్రారపు సురేఖ ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. సర్పంచ్ గా విజయం సాధించిన ఇంగే రవీందర్ ను కాంగ్రెస్ పార్టీ పెద్దలు, గ్రామస్తులు, పార్టీ నేతలు, నాయకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో.. బిఆర్ఎస్ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. జెండాతో గ్రామ సర్పంచ్ ఇంగే రవీందర్ మాట్లాడుతూ.. దేవునూరు ను గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, ఈ సర్పంచ్ పదవి కాలంలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని, గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ రవీందర్ అన్నారు. అదేవిధంగా తనను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న వార్డు మెంబర్లకు ఉప సర్పంచ్ సురేఖ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ని కలిసిన నేతలు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మనందరి అభిమాన నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి 47 వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన సందర్భంగా అమీర్ హొటల్లో ముఖ్య కార్యకర్తలతో కాజీపేట సమస్యల గురించి చర్చించడం జరిగినది. ఆ చర్చలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సమాజ సేవ రత్న" "అభినవ అంబేద్కర్ బిరుదు అంకితడు" అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత" లి"షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి" షెడ్యూల్ కులాల హక్కుల సాధికారిక సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు" అసంఘటిత కార్మికుల ముఖ్య సలహాదారులు" అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారులు దళితరత్న పసునూరి మనోహర్ పాల్గొన్నారు.

# 20, 21 తేదీలలో ఫోటో గ్రాఫర్స్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

» ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**

ఈ నెల 20,21 తేదీలలో ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ సంఘం గోల్డెన్ జూబ్లీ వేడుకలు హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి తెలిపారు. హనుమకొండ బాల సముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 1976న హన్మకొండ టౌన్ హాల్ లో అప్పటి వరంగల్ జిల్లా కలెక్టర్ సమర్ జిత్ రే చేతుల మీదుగా ఆరంభించబడిందని,ఫౌండర్ అధ్యక్షులుగా పరమేశ్వర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా జయప్రకాశ్, కోశాధికారిగా ఆరోగ్యం నియమితులయ్యారని తెలిపారు. అప్పటి ఫోటోగ్రఫీ ముడిసరుకులు కొరత ఉన్నప్పుడు హిందుస్తాన్ ఫోటో ఫీల్మ్ డిపో నుండి రేషన్ పద్దతిలో ఫోటోగ్రాఫర్లకు పేపర్, రీల్స్, కెమికల్స్ ఇప్పించబడిందని, అప్పటి కార్మికశాఖ మంత్రి బి. వెంటస్వామిని ఆహ్వానించి జిల్లా సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆనాటి నుండి వరంగల్ వచ్చిన ప్రతి కలెక్టర్ కు తమ సమస్యలు కమ్యూనిటీ హాల్ గురించి జోహరి, ఏపీవిఎన్ శర్మ, సంకజద్వేవేది, బి వెంకటేశం, రాజేంద్రానింజే, ప్రభాకర్ రెడ్డి, రాంగోపాల్ లకు, అలాగే స్థానిక శాసన సభ్యులకు, మంత్రులకు సమస్యలు వివరించామన్నారు. 2002 లో తాము కార్యవర్గంగా వచ్చి సామాజిక కార్యక్రమాలు అయిన బ్లడ్ డొనేషన్, ఐ చెకప్, హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు తమ సంఘంలో 1900 మంది శాశ్వత సభ్యులు ఉన్నారని, చేరిన ఏ సభ్యుడు అయినా మృతి చెందితే తక్షణమే రూ. 60,000లు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర సంఘం ఏర్పాటుచేసిన కుటుంబ భరోసా స్కీమ్ లో రాష్ట్ర వ్యాపితంగా ఉన్న 33 జిల్లాల నుండి 18000 మందిని చేర్పించినామని,ఏ సభ్యుడైనా మృతి చెందితే 1,70,000 రూపాయలు అందిస్తుందన్నారు. ఈ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా మహిళలకు షటిల్, క్యారం, మూజికల్ చైర్, మగ వారికి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసామని, ఆల్ ఇండియా ఫోటో కాంటెస్ట్ పెట్టామని, మన జిల్లాలోని సభ్యులకు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ కాంపిటిషన్ పెట్టామని తెలిపారు. ఈనెల 20,21వ తేది లలో కాళోజీ కళాక్షేత్రం హన్మకొండ లో జరుగు గోల్డెన్ జూబ్లీ వేడుకలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటిలను,రాష్ట్ర కమిటి, సౌత్ ఇండియా కమిటి లకు ఆహ్వానం పంపామని, ఉమ్మడి వరంగల్ జిల్లా లోని శాశ్వత సభ్యులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెరుమాండ్ల దయాకర్, కోశాధికారి వెన్నం సత్యనారాయణ, వాసుదేవ రావు, సూరిబాబు, రమేష్, దిలీప్, సర్వేశ్వర్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**

ఈ నెల 17న జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివ కుమార్ నాయుడు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ ల సమక్షంలో సోమవారం నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాల వారీగా ఆయా గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ. ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లాలో మూడవ విడతలో గల 68 గ్రామ పంచాయతీల సర్పంచ్, 634 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 626 ప్రిసైడింగ్ అధికారులు, ఓ. పీ. ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగింది. ర్యాండమైజేషన్ ప్రక్రియలో డిఆర్.డి.ఓ మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జెడ్పి సీఈఓ రవి, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 24న వరంగల్‌లో మెగా దూబదూ కార్యక్రమం



**తెలుగు వెలుగు వరంగల్, డిసెంబర్ 15**

షరియా చట్టం ప్రకారం సంబంధాలు ఏర్పరచుకుని వివాహాన్ని సులభతరం చేసుకోవాలని మైనారిటీ మేధావుల వేదిక అధ్యక్షుడు మసూద్ మీర్జా మహషర్ పిలుపునిచ్చారు. వరంగల్‌లోని మైనారిటీ మేధావుల వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు.మైనారిటీ ఇంటెలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో 11వ మెగా దూబదూ (ఉచిత వివాహ పరిచయ వేదిక) కార్యక్రమాన్ని ఈనెల 24న వరంగల్ నగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం గత ఏడేళ్లుగా ప్రెసిడెంట్ డాక్టర్ అనిసుద్దీన్ సిద్దిఖీ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.డిసెంబర్ 24న (బుధవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎల్బీ నగర్,అబ్బూస్ ఫంక్షన్ హాల్లో ఈ మెగా దూబదూ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా వివాహానికి సిద్ధంగా ఉన్న యువతీ,యువకుల మధ్య సంబంధాలు ఏర్పడతాయని చెప్పారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఇది తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరమైన వేదికగా మారిందన్నారు.ఇప్పటికే మెగా దూబదూ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళల నమోదు ప్రక్రియను ఫోరం మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి నుస్రత్ జహాన్ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.ఆసక్తి గల వారు తమ కుమారుడు లేదా కుమార్తె పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో పాటు బయోడేటాతో డిసెంబర్ 24న అబ్బూస్ ఫంక్షన్ హాల్‌కు రావాలని సూచించారు.ఈ సమావేశంలో ఫోరం కార్యదర్శి ఎం.ఏ. కలీమ్ ఖయౌమి, మసూద్ మీర్జా మహషర్,సయ్యద్ ఎహ్తెషామ్, ముహమ్మద్ అహ్మద్ అలీ మౌజాఫర్, నేహాల్ సయ్యద్ అక్బర్, మహమూద్ ఖుస్రో సలీమ్,శ్రీమతి నుస్రత్ జహాన్,ఖమర్ సుల్తాన్,నజానిన్ బేగం,మొహ్సినా బేగం,రజా,తమీజా, ఎం.ఏ. నయీమ్, ఏ. తస్లీం బేగం,జరీనా, సయ్యద్ మొహియుద్దీన్,జహీరా బేగం తదితరులు పాల్గొన్నారు.ఈ మెగా దూబదూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫోరం ప్రతినిధి ఖైరున్‌నాసిరిన్ వాహిది ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం ఈ నెంబర్లకు,9849012987,9908763454 సంప్రదించవలసిందిగా కోరారు.

# నాపై అదే విశ్వాసం.. ఈ విజయాలే నిదర్శనం

» కేసీఆర్ చుట్టూ కొరివి దయ్యాలు ఉన్నాయి
» వాటి వల్లే బిఆర్ఎస్ పార్టీ భ్రష్టుపట్టింది
» రాజయ్య ఇప్పటికైన కళ్ళు తెరవాలి
» వాళ్ళు ఎన్ని చేసిన నియోజకవర్గ ప్రజలు పట్టించుకోలేదు
» అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు
» భారీ విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**


నాపై, నా కుటుంబం పై విమర్శలు చేస్తూ తీవ్ర పదజాలంతో దూషించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల ఉన్న నమ్మకంతో నియోజకవర్గ ప్రజలు ఓటేసి మెజారిటీ సర్పంచ్ లను గెలిపించారని, ఈ విజయాలే నిదర్శనమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేస్తున్న అభివృద్ధి పట్ల నియోజకవర్గ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని దానికి తోడు మా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ కృషి చేశారని, నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఏడు మండలాలలో రెండు విడుదలగా పంచాయతీ ఎన్నికలు జరిగినాయని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రస్తుతం 143 గ్రామ పంచాయతీలు ఉన్నాయని అన్నారు. 143 గ్రామపంచాయతీలలో ప్రజలు ఆశీర్వదించి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలిపారని తెలిపారు. అందులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 94 మంది సర్పంచ్ లు ఎన్నికయ్యారని, ఇంకో ఆరుగురు ఇప్పటికే కాంగ్రెస్ రెబెల్స్ గా ఉన్నారని తెలిపారు. వాళ్ళు కూడా మాట్లాడుతున్నారని, బిజెపి 1, ఇండిపెండెన్స్ 3, బిఆర్ఎస్ 39 స్థానాల్లో గెలిపోందారని తెలిపారు. 94 గ్రామపంచాయతీలు ఆరుగురు రెబల్స్ కూడా వచ్చే అవకాశం ఉందని మొత్తం 100 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన లేదా కాంగ్రెస్ పార్టీ రెబెల్స్ గెలవడం జరిగిందని అన్నారు. పెద్ద పెద్ద గ్రామాలు అన్ని కాంగ్రెస్ పార్టీకే వచ్చాయని ధర్మసాగర్, పెద్ద పెండ్యాల, వేలేరు, మల్కాపూర్, పల్లగుట్ట, తాటికొండ వంటి గ్రామాలన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి వచ్చాయని కొన్ని చిన్న చిన్న గ్రామపంచాయతీలు 500 ఓట్లకు తక్కువ ఉన్న గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ గెలిచిందని అన్నారు. మొత్తంగా భారీ మెజారిటీ కట్టబెట్టిన నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయ పూర్వకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపుతో మా బాధ్యత మరింత పెరిగిందని, బాధ్యత పెరిగింది కాబట్టి ఇంకా జాగ్రత్తగా పని చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నియోజకవర్గ సమస్యల పరిష్కారం కొరకు మరింత పట్టుదలతో పని చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో విపరీతమైన ధోరణిలో ఒకవైపు రాజయ్య, మరొకవైపు పల్లా రాజేశ్వర్ రెడ్డి గ్రామాల్లో ప్రచారం చేస్తూ చాలా దిగజారి మాట్లాడారని అన్నారు. వ్యక్తిగతమైన దూషణలు, వ్యక్తిగతమైన ఆరోపణలు చేశారని అయినా టిఆర్ఎస్ చాలా గ్రామాలలోవారి ఉనికే లేదని కనీసం వాళ్ళు పోటీలలో కూడా లేరని అన్నారు. రాజయ్య గాని, పల్లా రాజేశ్వర్ రెడ్డి గాని విపరీతమైన ధోరణిని అవలంబించినా రాజకీయ పరిపక్వత కలిగిన నియోజకవర్గప్రజలు వారిని పట్టించుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నమ్మకంతో ఓటేసి మెజార్టీ సర్పంచులను గెలిపించారని చెప్పారు. కొన్ని కొరివి దయ్యాల వల్ల పార్టీ భ్రష్టపడుతున్నదని, కేసీఆర్ బయటకు రాలేకపోతున్నాడని మంత్రులపైన తీవ్రమైన పదజాలంతో సాక్షాలతో సహా కవిత విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆ కొరివి దయ్యాలలో పెద్ద కొరివి దయ్యం పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబంలో చేరి ఆ కుటుంబాన్ని అంతా చిన్నాభిన్నం చేసాడని అందుకే కవిత దూరమైపోయింది, కేటీఆర్, హరీష్ రావు మధ్య కూడా కొంత గ్యాప్ వచ్చిందని వీటన్నిటికీ కారణం పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఆరోపించారు. అలాంటి వాడు ఇక్కడికి వచ్చి సుద్ద పూసలాగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో రాజయ్య కంటే ఎక్కువ గ్రామాలలో రాజేశ్వర్ రెడ్డి ఎక్కువ ప్రచారం చేశాడని తెలిసిందని ఎందుకంటే రాజయ్య గ్రామాలలో తిరిగితే ఓట్లు రావు అని పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచారం చేశాడని అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీలో రాజయ్యను జీరో చేయాలని చూస్తున్నాడని అన్నారు. రాజయ్య ఇప్పటికైనా కళ్ళు తెరిచి నన్ను తిట్టడం కాకుండా నీ పార్టీలో, నీపై ఎం జరుగుతుందో తెలుసుకోవాలని సూచించారు. గ్రామాలలో సమస్యలు ఏమున్నాయి, ఆ సమస్య ఎట్లా పరిష్కరించాలని మేం ఆలోచిస్తుంటే బిఆర్ఎస్ వాళ్ళు మాత్రం కడియం శ్రీహరిని ఎట్లా తిట్టాలి కడియం శ్రీహరి పైన ఎం ఆరోపణలు చేయాలనే దానికే వాళ్ళ సమయాన్ని వెచ్చిస్తున్నారని విమర్శించారు. నాపై విమర్శలు చేయడం ద్వారా మీకు ఎలాంటి ఫలితం రాదని రాజకీయంగా ఇప్పుడు ఎక్కడున్నారో శాశ్వతంగా అక్కడే ఉంటారని అన్నారు. మరొకసారి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ఇంత మంచి ఫలితాలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బ్రహ్మాండమైన మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలిచారంటే ఇది ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పైన ఉన్న విశ్వాసం అని చెప్పడంలో నాకు ఎలాంటి సందేహం లేదని అన్నారు. ప్రజల యొక్క నమ్మకాన్ని, ప్రజల యొక్క విశ్వాసాన్ని కాపాడుకునే విధంగా నూతనంగా గెలిచిన సర్పంచులు అందరితో కలిసి ఈ నియోజకవర్గాన్ని, గ్రామాలను మరింత అభివృద్ధి చేసే దిశగా మా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన మా సర్పంచ్ లను అందరిని కూడా ఈ నెల 18వ తేదీన నీడిగొండ సత్యసాయి కన్వెన్షన్ లో సన్మానించుకొని గౌరవించుకుంటామని, వాళ్లకు మార్గ నిర్దేశం కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో గానగంధర్వుని విగ్రహావిష్కరణ !!










**తెలుగు వెలుగు మణికొండ/ డిసెంబర్ 15**

మహాగాయకుడు, గానగంధర్వుడు శ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారి జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు హైదరబాద్ రవీంద్రభారతి ప్రాంగణంలో విగ్రహ ఆవిష్కారం మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు గారిచే జరిగిందీ, ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు వెంకయ్య నాయుడు, దత్తాత్రేయ, ఎస్పీ బాలు గారి సతీమణి,కుమారుడు చరణ్, ఎస్పీ శైలజ, శుభలేఖ సుధాకర్, సినీ మ్యూజిక్ యూనియన్ సభ్యులు ఆర్పీ పట్నాయక్, రామాచారి(ప్రెసిడెంట్) రవిశంకర్(ఫ్లూట్)విజయలక్ష్మి(సింగర్) సుభాష్ నారాయణ్(సింగర్/మ్యూజిక్ డైరక్టర్), రవివర్మ (సింగర్), పవన్ శ్యాం(కీబోర్డ్ ప్లేయర్) పలువురు సినీ గాయకులు పాల్గొన్నారు, ఎస్పీ బాలు గారి విగ్రహావిష్కరణ అనంతరం అతిరథుల ప్రసంగాలు, గాన కచేరీలు జరిగాయి,యాంకర్ సుమా మరియు సీనియర్ ఆక్టర్ ప్రదీప్ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

## అకారణంగా గాయపర్చారని బిక్కవోలు స్టేషన్లో మహిళ ఫిర్యాదు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి అనపర్తి/బిక్కవోలు):**

బిక్కవోలు వంతెన సెంటర్లో ఉన్న కాఫీ హొటల్ వద్దకు వచ్చి అకారణంగా తనను కొల్లి నాగేశ్వరరావు,కొల్లి రాంబాబు (శరభవరం) గాయపరచినట్టు కెనిశెట్టి వరలక్ష్మి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ వి రవిచంద్ర కుమార్ తెలిపారు. ఈ ఘటన ఈనెల రెండవ తేదీన ఉదయం 9:30 గంటలకు జరిగినట్టు వరలక్ష్మి ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ చెప్పారు. తన తమ్ముడు శివ కిరణ్ తన భార్య మధ్య వివాదాలు ఉన్నాయని ఆ విషయం తన తమ్ముడిని అడగకుండా వరలక్ష్మి ని ఎటువంటి కారణం లేకుండా కర్రలతో కొట్టి గాయపరచడంతో నొప్పి ఎక్కువై ఈనెల 6వ తేదీన అనపర్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందడం, అనంతరం పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించుకోవాలని నిర్ణయించుకోవడం ఆ సమస్య పరిష్కారం కాకపోవడంతో వరలక్ష్మి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని ఎస్ఐ రవిచంద్ర కుమార్ వివరించారు.

## చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల కోసం దేశవ్యాప్త ఉద్యమం

» రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**




చట్టసభలో ఓబీసీలు ప్రజల ఆకాంక్ష అయిన రాజకీయ రిజర్వేషన్లు సాధించుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల్ని సమన్వయపరచుకొని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఏపీ భవన్లో జరిగిన జాతీయస్థాయి ఓబీసీ సెమినార్లో ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో చట్టసభల్లో కూడా ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఓబీసీ వర్గాల నుండి దేశవ్యాప్తంగా ఒత్తిడి పెరుగుతుందని అన్ని రాజకీయ పార్టీలు దీనికోసం సహకరించి దేశవ్యాప్త రిజర్వేషన్ కల్పించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు విధానాన్ని తీసుకోవాలని కోరారు. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాట్లు సాధించి తీరుతామని కృష్ణయ్య హామీ ఇచ్చారు

స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు తెలంగాణ లతోపాటు ఆంధ్రప్రదేశ్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ సంఘం బీసీ సంఘాల డిమాండ్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. దేశంలోని బీసీల అసమానతలు అధిగమించాలంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయ పరచుకొని ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జాతీయ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకాన్ని దేశవ్యాప్తంగా ఓబీసీ లోని అన్ని కులాలకు వర్తింపజేసే విధంగా కేంద్ర మంత్రులతో చర్చిస్తానని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. బీసీ వర్గాల్లో వచ్చినట్లు రాజకీయ చైతన్యం దేశవ్యాప్తంగా మరో విప్లవానికి దారి తీయనున్నదని దీన్ని ఆయా రాష్ట్రాల్లో ఉన్నటువంటి ప్రభుత్వాలు గుర్తించకపోతే బీసీ వర్గాల ప్రజలు తిరుగుబాటు చేస్తారని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు. బీసీల చట్టసభల్లో రిజర్వేషన్ అంశం మీద అన్ని రాజకీయ పార్టీలు ఎందుకు మాట్లాడటం లేదని కృష్ణయ్య ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ ఏనాడు పార్లమెంట్లో ఓబీసీ వర్గాల సంక్షేమం అభివృద్ధి చట్టసభల లో రిజర్వేషన్ కల్పన మీద మాట్లాడకపోవడం శోచనియమన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు జెండాలు పక్కన పెట్టి బిసి డిమాండ్లు చట్టసభల్లో రిజర్వేషన్ సాధన కోసం బీసీ ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలు నేతలంతా ఒకే తాటిపైకి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని వి. హనుమంతరావు చంద్రబాబు ను డిమాండ్ చేశారు. బీసీల హక్కుల కోసం ఆర్.కృష్ణయ్య చేస్తున్నటువంటి పోరాటాన్ని అన్ని రాజకీయ పార్టీలు బలపరుస్తున్నాయని వారు మరింతగా బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓ బీసీలకు ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రతులు సమావేశాల్లోనే బీసీలకు స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించేటువంటి రాజ్యాంగ సవరణ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఈ బీసీ కమిషన్ తెలంగాణ మాజీ చైర్మన్ వక్లాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ.. బీసీల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని వాటిని సాధించుకునేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీల యొక్క సమగ్రమైనటువంటి అభివృద్ధికి కేంద్రంలో రాష్ట్రాల్లో ఉన్నటువంటి ప్రభుత్వాలు మరింత చిత్తశుద్ధితో కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, బీసీల్లో రోజురోజుకు పెరుగుతున్నటువంటి సామాజిక చైతన్యం దేశవ్యాప్తంగా బీచి చైతన్యంగా పరివర్తన చెందిందని ఇది మరో విప్లవానికి దారి తీస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ జాతీయ స్థాయి సెమినార్ లో అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ ఏపనగండ్ల శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోసి బాబు, రాష్ట్ర పదాధికారులు బత్తుల వెంకటేష్ ,జోడి గణపతి, సిహెచ్ శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి మనుబర్తి లలిత, అంకమ్మ రమణ కుమారి, ధనలక్ష్మి, గంట లక్ష్మి, జూలీ, నాగూర్ బి రాణి, సంజయ్ కుమార్, నేషనల్ నవగ్రంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. ఈ జాతి స్థాయి సెమినార్ లో చట్టసభలో ఓబీసీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. అలాగే ఫిబ్రవరి రెండో వారంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో ప్రాంతీయ బహిరంగ సదస్సులు 50వేల మందితో నిర్వహించాలని సమావేశం తీర్మానించింది.

## సర్పంచ్ అభ్యర్థి హిమబిందు-తెలంగాణ కొమురయ్యను ఆదరించి ఆశీర్వదించండి

» 'ఉంగరం" గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

» ఆరెపల్లి గ్రామస్తులకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ రెడ్డి

» భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రెడ్డి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 15**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరెపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి దామర కొండ హిమ బిందు - తెలంగాణ కొమురయ్య 'ఉంగరం" గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా.., ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరెడ్డి శాయంపేట మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆరేపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దామర కొండ హిమబిందు-కొమురయ్యను ఎమ్మెల్యే సత్యనారాయణ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు ఎమ్మెల్యే సత్యనారాయణ రెడ్డికి హిమబిందు కొమురయ్య స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా హిమబిందు - తెలంగాణ కొమురయ్య మీ బీసీ బిడ్డగా ముందుకు వచ్చిందని, హిమబిందు 'ఉంగరం" గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే.. ప్రభుత్వ సహకారంతో ఆరెపల్లి గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి, గ్రామాన్ని అన్ని విధాలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ కొమురయ్య గత 20 సంవత్సరాల నుండి తెలంగాణ కోసం, పార్టీ కోసం ఎన్నో ఉద్యమ పోరాటాలు చేసిన వ్యక్తి అని, ఆ క్రమంలో కేసులపాలై జైలుకు పోయినా.. భుజం మీద కాంగ్రెస్ జెండాను దించలేదని, కావున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన ఆడపడుచు ను ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవనశైలి పై గణాంకాల సర్వే

**- కరీంనగర్ గణాంక శాఖ అధికారి సురేందర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
కేంద్ర గణాంక సర్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజల జీవనశైలి, ఆర్థిక అవసరాలు, ఉపాధి, పరిశ్రమల వంటి అనేక అంశాలపై శాస్త్రీయ పద్ధతిలో సమాచారం సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ శాంపిల్ సర్వే నిర్వహిస్తోంది. అందులో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా గణాంక బృందం వేములవాడ పట్టణంలో సర్వే నిర్వహించింది. వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితి, పనితీరు, అసంఘటిత సేవా రంగం, భవన నిర్మాణాలపై ఆదాయ, వ్యయాలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ గణాంక శాఖ అధికారి సురేందర్ మాట్లాడుతూ ఈ సర్వే జాతీయ విధి విధానాల రూపకల్పనకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సర్వేలో ఆయన వెంట వేములవాడ మున్సిపల్ ఆర్పి మహేశ్వరి ఉన్నారు.

# జనరల్ ప్రావిడెంట్ ఫండ్(జి.పి.ఎఫ్) పై వడ్డీని వెంటనే ప్రకటించాలి

**- ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్**



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 15**
ఉద్యోగ,ఉపాధ్యాయుల నుండి మినహాయించిన సాధారణ భవిష్యనిధి(జి పి ఎఫ్)పై సాధారణ వడ్డీ రేటును వెంటనే ప్రకటించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు)రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్ , జిల్లా అధ్యక్షులు పి.తిరుపతి రావు , ప్రధాన కార్యదర్శి కె.శ్యామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది .సాన కిషన్ మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే వడ్డీ రేట్ ప్రకటించడం వల్ల2023 తరువాత జిపిఎఫ్ స్లిప్పులు జనరేట్ కాకపోవడం వల్లఉద్యోగి భవన నిర్మాణం, పెళ్ళిళ్ళు,పిల్లల చదువులు పార్ట్ ఫైనల్ బిల్లులు క్లెయిమ్ చేయలేక పోతున్నారని,లోన్ కూడా తీసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రిటైర్డ్ అయిన వారి యొక్క ఫైనల్ పెమెంట్స్ పూర్తిగా ఆగిపోవడం వల్ల వారు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని వివరించారు.ఉద్యోగి జీతభత్యాల నుండి మినహాయించుకుంటున్న సొమ్ముపై ఉద్యోగికి ఎలాంటి హక్కు స్వేచ్ఛ లేకుండా పోవడం అత్యంత దారుణం అన్నారు. 2023-24,2024-25 సంవత్సరాలకు గాను వడ్డీ రేట్లను వెంటనే ప్రకటించాలని,జిపిఎఫ్ స్లిప్పులు వెంటనే అప్డేట్ చేయాలని,పెండింగులో ఉన్న జిపిఎఫ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# మురళి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలం చింతల్ టానా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తూ, ప్రచారం నిర్వహిస్తుండగా గుండె పోటుకు గురై మరణించిన బీఆర్ఎస్ అభ్యర్థి చర్ల మురళి కుటుంబాన్ని సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మురళి గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని, మరణించిన ప్రజల గుండెల్లో విలువైన స్థానాన్ని సంపాదించుకున్నాడని, మరణించిన వ్యక్తికి ఓటు వేసి ఆయనను ప్రజలు గెలిపించడం ఆయన పనితనానికి నిదర్శమని అన్నారు. మురళి కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటూ, ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్ తదితరులున్నారు.

# ఆరెంద ఉపసర్పంచ్‌గా కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 15**



మంథని : పెద్దపల్లి జిల్లా, మంథని మండలం, ఆరెంద గ్రామపంచాయతీలో జరిగిన తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కీలక విజయం లభించింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఉపసర్పంచ్‌గా కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా సేవలందిస్తున్న కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ లక్ష్యంగా నిరంతరం పనిచేస్తూ గ్రామస్థుల నమ్మకాన్ని సంపాదించుకున్న ఆయనకు ఈ విజయం దక్కడం విశేషంగా నిలిచింది. గ్రామ అభివృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఉపసర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని సర్పంచ్‌తో కలిసి సమన్వయంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఎన్నికతో ఆరెంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపడిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# వెల్దుర్తిలో కోతుల బాధను తీర్చిన కాబోయే సర్పంచ్ ఆదర్శ్

**- గ్రామ ప్రజల సహకారంతో వెల్దుర్తి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయడానికి తాను గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపిన**
**-బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆదర్శ్**






**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 15**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని కోతులతో వెల్దుర్తి మండల కేంద్ర గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్న టువంటి సమస్యను తీర్చిన బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆదర్శ్ వెల్దుర్తి మండల కేంద్రంలోని కోతుల బెడదతో వెల్దుర్తి గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని పలువురు తెలియజేశారు ఎన్నో దినపత్రికల కథనాలు వచ్చినా కూడా ఎటువంటి అధికారులు కనాయకులు ఎవరు కూడా స్పందించని సందర్భంలో స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే వెల్దుర్తి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసే విధంగానే ఉంటానని తాను నామినేషన్ వేయకముందే వెల్దుర్తిలోని అతి ముఖ్యమైనటువంటి కోతుల బెడద సంవత్సరం తెరిచిన బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆదర్శ్ తీర్చాలని పలువురు ఆయనను శాలువలతో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల అది కూడా తేదీన సర్పంచ్ ఎన్నికలలో వెల్దుర్తి గ్రామ పంచాయతీ ఓటర్లు తనకు ఓటు వేసి గెలిపిస్తే వెల్దుర్తి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తానని ఆయన తెలియజేశారు రానున్న రోజులను రాజకీయం ఎలా ఉంటుందో తెలియని పరిస్థితులు ప్రస్తుత రాజకీయం ఏర్పడిందని అటువంటి రాజకీయమైన నేను వెల్దుర్తి గ్రామ పంచాయతీని అభివృద్ధి దిశలోనే అభివృద్ధి చేస్తానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులోని ఉండి బిజెపి పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడిన తనని గెలిపిస్తే వెల్దుర్తి గ్రామ పంచాయతీని ఎటువంటి సమస్యలు అయినా తాను అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను తీర్చగలనని తెలియజేశారు వెల్దుర్తి గ్రామ పంచాయతీలో రహదారులు మురికి కాలువలను వెల్దుర్తి గ్రామ ప్రజలకు ఎటువంటి నీటి సమస్యలను లేకుండా తాను ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి ఎటువంటి సమస్య అయినా తీర్చగలరని తెలియజేశారు ఈనెల పది గొడవ తేదీన సర్పంచ్ ఎన్నికలలో తన కు గుర్తు వచ్చినటువంటి బ్యాటు గుర్తుకు ఓటు వేసి తనని గెలిపించాలి అని వెల్దుర్తి గ్రామ పంచాయతీ ఓటర్లను వేడుకుంటున్నానని వెల్దుర్తి గ్రామంలో అతి పెద్ద సమస్య కోతుల బెడద తీర్చడంతో తనని సన్మానించిన అందరికీ పత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆ కృతజ్ఞతతోనే తనకు ఓటు వేసి గెలిపిస్తే వెల్దుర్తి గ్రామాన్ని మరింత ఈ ఆదర్శ్ అనే వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి ఒక్క గ్రామం ఆదర్శంగా తీసుకున్న విధంగానే తీర్చిదిద్దే ప్రయత్నం చేయడానికి వెల్దుర్తి గ్రామ ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని వెల్దుర్తి గ్రామ ఓటర్లను వేడుకుంటున్నానని తెలియజేశారు

# ఆరెగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌అభ్యర్థిగా చాకలి శైలజ కుమార్

**- ఘన విజయం సాధించడం ఖాయం అని ఆరెగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు**






**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 15**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా చాకలి శైలజ కుమార్ గెలుస్తున్నారని వారి గెలుపు కోసం ఆరెగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు నాయకులు వారి గెలుపు కోసం ఎంతో కృషి చేస్తున్నామని గత ప్రభుత్వానికి గుణపాఠం చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల సలహాలతో ఆయన గెలుపు ఖాయమని ఆరెగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో స్వాగతిస్తున్నారని స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొంది గ్రామాల అభివృద్ధి కోసం వారు ఎంతో కృషి చేస్తారని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగినటువంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల అనంతరం సర్పంచ్ ఎన్నికలను నిర్వహించినటువంటి సందర్భంలో ప్రథమ ద్వితీయ దిశలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం వంటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధికంగా సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవడం జరిగిందని మూడవ దశలలో జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎన్నికలలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగానే సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని ప్రయత్నంలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో తమ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేసుకునే విధంగానే కాంగ్రెస్ పార్టీ తరఫునుండి నిలబడినటువంటి సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు తెలియజేశారు అదే కోవలో మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడినటువంటి చాకలి శైలజ కుమార్ను గెలిపించుకుంటామని ఆరెగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఈనెల 17వ తేదీన జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎన్నికలలో అత్యధిక కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ అంటే ఏమిటో గత ప్రభుత్వ పరిపాలన చేసిన వారికి చెంపపెట్టుగా వారికి సమాధానం చెప్పే విధంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలియజేశారు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా చాకలి శైలజ కుమారును గెలిపించుకుంటామని అరె గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యమే ఏలుతుందని ప్రతిపక్ష పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని పోనీ ఆరోపణలు చేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టి ప్రయత్నంలోనే ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా అవుతుందని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు దోషం చెప్పారు 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది తప్ప అభివృద్ధి చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని పోనీ ఆరోపణలు చేయడం సమావేశం కాదని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడుతున్నారు

# మంథని కి వచ్చిన పీఠాధిపతుల బృందం


**- గోదావరి పరిక్రమణ యాత్ర**
**- నాసిక్ నుండి మంథని చేరుకున్న పీఠాధిపతుల బృందం**






**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 15**
జైశ్రీరామ్ లోక కళ్యాణ అర్థం గోదావరి పరిక్రమ యాత్ర శ్రీ రాజేంద్ర దాస్ మహారాజ్ బృందావన్ మాలూక్ పీఠాధిపతి గారిఆధ్వర్యంలో 500 మంది పీఠాధిపతులతో నాసిక్ నుండి బయలుదేరి మన ప్రాంతంలోమంచిర్యాల బీజాపూర్ చత్తీస్గడ్ మీదుగా భద్రాచలం కొవ్వూరు మీదుగా కాలేశ్వరం లో నిన్న రాత్రి బస చేసి ఈరోజు త్రివేణి సంగమంలో స్నానాది కార్యక్రమాలు ముగించుకుని కాలేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మంథని మీదుగా ధర్మపురి వెళ్లే వారి యాత్రలో భాగంగా ఈరోజు మంథనిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వారిని సవినయంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించడం జరిగింది. ఇందులో భాగంగా అయోధ్య వారణాసి తదితరపీఠాధిపతు లందరూ కూడా ఇక్కడ పాదం మోపడంజరిగింది వాళ్లందరికీ కూడా పండ్లు అందించడం జరిగింది వారి ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువు లందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మంథని ప్రకండ ఉపాధ్యక్షులు రావుల సతీష్ మరియు బోట్ల ఆంజనేయులు మరియు ప్రధాన కార్యదర్శి బత్తుల సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కెక్కెర్ల అనిల్ ప్రచారక్ తూర్పాటి రాము,.సత్సంగ ప్రముక .రాజమౌళి గౌడ్ కొమురవెల్లి హరీష్.గుండా శ్రీనివాస్.బొడ్డు వెంకటేష్ నూక శ్రీనివాస్ మాచిడి శ్రీధర్ కజ్జం శ్యామ్, కొమురవెల్లి సత్యనారాయణ బొడ్డు సంపత్ విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాతృశక్తి ప్రముఖ్ రావికంటి రేణుక హిందూ సంఘాల నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ దీపాల కాంతులతో జిగేల్ మంటున్న ఆలయాలు





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాలను సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. జాతర ప్రారంభం కావడంతో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం, శ్రీ నగేశ్వర స్వామి ఆలయాలతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుడి చెరువు పార్కింగ్ ప్లేస్‌లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఉచిత దర్శనం, రూ.200 కోడె టికెట్, స్పెషల్ దర్శనం క్యూలైన్లకు రంగులు వేయడంతో పాటు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.వీఐపీ రోడ్‌తో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు. వేములవాడకు తరలివచ్చే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# అభివృద్ధి వైపు కాంగ్రెస్ - బెదిరింపుల వైపు బీఆర్ఎస్ : వొడితల ప్రణవ్ ఘాటు వ్యాఖ్యలు

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ డిసెంబర్ 15**

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి పూర్తి భరోసా**

**కార్యకర్తలకు అండగా నేనున్నా.. బెదిరింపులకు భయపడేది లేదు**

హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హుజురాబాద్, వీణవంక, ఇల్లందుకుంట, జమ్మికుంట మండలాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ నెల 17వ తేదీన జరగనున్న మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే



గ్రామాల అభివృద్ధికి మరింత బలంగా తోడ్పడతామని హామీ ఇచ్చారు.

### గ్రామాల్లో ఘన స్వాగతం

సోమవారం హుజురాబాద్ మండలంలోని మాందాడిపల్లి, రాజపల్లి, పోతిరెడ్డిపేట, జూపాక, జమ్మికుంట మండలంలోని మడిపల్లి, వీణవంక మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ మహిళలు, యువకులు,



గ్రామస్థులు బాణాసంచా పేలుళ్లు, డప్పు చప్పుళ్లు, మంగళ హారతులతో ప్రణవ్‌కు ఘన స్వాగతం పలికారు.

### బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, "పదేళ్లు అధికారంలో ఉండి గ్రామాల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ, ఎన్నికలు రాగానే అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదం" అని తీవ్రంగా విమర్శించారు.

బెదిరింపు రాజకీయాలు చేయడం తప్ప కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు.

### 'ఈ ప్రాంతం కాదని వెళ్లిపోయిన వ్యక్తికి ఓటేద్దామా?'

ఒక్కసారి ఓడిపోయిన వెంటనే ఈ ప్రాంతాన్ని వదిలి పక్క ప్రాంతానికి వెళ్లిన నాయకుడు మనకు అవసరమా అని ప్రశ్నించారు.

"రెండు సంవత్సరాల్లో తట్టెడు మట్టి కూడా తీయని కౌశిక్ రెడ్డి, రాబోయే మూడు సంవత్సరాల్లో ఏం చేస్తాడు?" అని విమర్శించారు.

అలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఉపయోగం ఏముంటుందని ప్రశ్నించారు.

### కార్యకర్తలకు అండగా కాంగ్రెస్

కాంగ్రెస్ కార్యకర్తలపై ఎలాంటి బెదిరింపులకు పాల్పడినా చూస్తూ ఊరుకోబోమని, "కార్యకర్తలకు అండగా నేనున్నా" అని స్పష్టం చేశారు.

గ్రామాలకు నిజమైన సేవ చేసే నాయకులను ఎన్నుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

### ఓటింగ్‌కు పిలుపు

బుధవారం జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు: 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 15**

**– కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17, 2025న బుధవారంనాడు జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్., భారతీయ నాగరిక్ సురక్ష సంహిత( బి ఎన్ ఎస్ ఎస్) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది.

ఈ ఉత్తర్వులు 15-12-2025 సోమవారం సాయంత్రం 5:00 గంటల (17:00 ) నుండి తేదీ: 17-12-2025 బుధవారం రాత్రి 11:59 గంటల (23:59 ) వరకు అమలులో ఉంటాయి.

ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# వేములవాడలో మంచినీటి కటకట

**– తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**
**– త్వరలోనే నీటి సమస్యకు పరిష్కారం.. అధికారులు**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడలో గత నెల రోజులుగా మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్లాల ద్వారా మూడు రోజులకోసారి మంచినీటి సరఫరా కొనసాగడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ కు సంబంధించిన 2 బాహుబలి మోటార్లలలో ఒక మోటార్ చెడిపోవడంతో ఈ సమస్య తలెత్తిందని గ్రిడ్ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. బాహుబలి మోటర్ రిపేరు టెక్నీషియన్లు తెలంగాణలో లేకపోవడంతో, వేరే రాష్ట్రంలో రిపేరు ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే మోటార్ బిగించి ప్రజలకు త్రాగునీటి కష్టాలు దూరం చేస్తామన్నారు. ప్రస్తుతం నీటి సమస్య ఉన్న ప్రాంతంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ట్యాంకర్లను పంపించి వారికి నీటిని అందిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్ తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు మంచినీటిని అగ్రహారం నుండి నాంపల్లి ఓవర్ హెడ్ ట్యాంక్ లోకి పంపింగ్ చేస్తే, ఆ వచ్చిన నీటిని మున్సిపల్ పరిధిలోని వివిధ ట్యాంకుల్లోకి డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ కొనసాగుతుందని, దాంతో నల్లాల ద్వారా ప్రజలకు నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు.



# కిసాన్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని బిజెపి నేత సోమిడి వేణు ప్రసాద్ పొర్లు దండల తో నిరసన.

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 15**

కరీంనగర్ మూడో డివిజన్లోని సమస్యలు పరిష్కరించాలని ఎన్నోమార్లు వినతిపత్రం ఇచ్చిన చలనం లేదు.కిసాన్ నగర్ అభివృద్ధి లో వెనుకబడిపోయింది. తక్షణం రోడ్లు మురికి కాలువల సమస్యను పరిష్కరించాలి. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని మూడో డివిజన్ కిసాన్ నగర్ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని, డివిజన్ పరిధిలోని రోడ్లు ,డ్రైనేజీ ల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున స్థానిక బిజెపి నేత , కంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కిసాన్ నగర్ బీడీ కంపెనీ నుండి మీ సేవ వరకు ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి అని సోమిడి వేణు ప్రసాద్ పోర్లు దండాలు పెట్టి



నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. జిల్లా అధికారులకు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వినతి పత్రాలు సమర్పించిన సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన చేయలేదన్నారు. డివిజన్ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. డివిజన్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడంతో , వర్షాకాలంలో ఇక్కడి ప్రాంతంలోని రోడ్లు, మురికి కాలువల పరిస్థితి దారుణంగా మారి, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నోమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతోనే , బిజెపి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు తీవ్రంగా ఇక్కడి ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మారిన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించి డివిజన్ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు చాడ ఆనంద్ , కార్యకర్తలు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# సర్పంచులను సన్మానించిన జాడి బాల్రెడ్డి



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 15**

మొదటి విడత సర్పంచ్ ఎన్నికలలో కరీంనగర్ మండలం మొద్దుంపూర్ గ్రామ సర్పంచ్ గెలుపొందిన మాదాసు శ్రీనమ్మ ని రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి జాడి బాల రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ సన్మానించడం జరిగింది. జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించినందుకు మొద్దుంపూర్ ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలిపారు. మొదటిసారి అవకాశం వచ్చిన మాదాసు శ్రీనమ్మ మొద్దుంపూర్ గ్రామంలో అభివృద్ధిలో ముందుండాలని కోరుకుంటూ మున్ముందు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు ఉంటూ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదరి నరేష్, బీజేవైఎం జిల్లా సభ్యులు ఉదారం విద్య సాగర్, అక్షయ్, జాడి వంశీ ,జాడి ఎల్లయ్య ,గొల్లె రాజు తదితరులు పాల్గొన్నారు

# ఓసిఎం-1 సిహెచ్పీలో రక్షణ పక్షోత్సవాలు

**– అలరించిన లఘునాటిక**
**– సింగరేణి కళాకారుడు రాధాకృష్ణకు సన్మానం**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 15:**

సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా ఈ అండ్ ఎం అడిషనల్ జిఎం జి.కృష్ణమూర్తి నేతృత్వంలోని రక్షణ కమిటీ బృందం సోమవారం ఆర్జీ-3 ఏరియా ఓసిఎం-1 సిహెచ్పీ ని సందర్శించింది. ఈ సందర్భంగా గనిపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఓసిఎం-1 ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ఓసిఎం-1 సిహెచ్పి అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ, గణనీయమైన స్థాయిలో డిస్పాచ్ చేస్తూ రికార్డ్స్



సృష్టించిందన్నారు. రక్షణ కమిటీ బృంద కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ సిహెచ్పి కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా అన్ని విభాగాలలో ఉత్తమ నైపుణ్యం కనపరుస్తున్నారని, ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు. అనంతరం గని కార్మికులు రాధాకృష్ణ, రమేష్, రాజు, జగదీశ్, చంద్రపాల్ బృందం ప్రదర్శించిన లఘు నాటిక 'మన రక్షణ-మన బాధ్యత' ఆహూతులను ఆకట్టుకోగా, మహిళా కార్మికురాళ్ళు సిపిఆర్ చేయవలసిన విధానాన్ని ప్రదర్శించారు. కాగా ఈ సిహెచ్పి లో విధులు నిర్వహిస్తూ త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న సింగరేణి కళాకారుడు కొండ్ర రాధాకృష్ణను కళాకారులు, అధికారుల పక్షాన ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిహెచ్పి ఉన్నతాధికారి కాశీ విశ్వేశ్వర్ రావు, అధికారులు ఉదయ్ భాస్కర్, గని మేనేజర్ పాపయ్య, రక్షణాధికారి అజయ్ కుమార్, శ్రీనివాస్ తోపాటు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు మురళీ కృష్ణ, డి.తిరుపతిరావు, జి.తిరుపతి, గంధం శ్రీనివాస్, కిషన్ నాయక్, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల స్నానానికి వేడి నీటి సౌకర్యం




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. చలికాలం సందర్భంగా భక్తులు స్నానం చేయడానికి ప్రత్యేకంగా వేడి నీటి (హాట్ వాటర్) సౌకర్యాన్ని కల్పించారు. స్నాన ఘాట్ల వద్ద స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, భక్తులు సులభంగా స్నాన ప్రాంతాలకు చేరుకునేలా చర్యలు తీసుకున్నారు. భక్తుల సౌకర్యం దృష్ట్యా పరిశుభ్రత, నీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ ఏర్పాట్లతో భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.

# బస్సులు ఆపాలని వినతి పత్రం ఇచ్చిన :పిల్లి సత్తయ్య

**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 15**

మంథని, డిసెంబర్ 15: మంథని పట్టణంలోని గోదావరిఖని వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్టాప్ వద్ద ప్రయాణికుల సౌకర్యం బస్సులు ఆపాలని మంథని పట్టణానికి చెందిన పిల్లి సత్తయ్య ఆర్డీవోకు, ఆర్టీసీ డిపో మేనేజర్ కు, జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన



మాట్లాడుతూ తన కొడుకు పెళ్లి సాయికిరణ్ అకాల మరణం చెందగా ఆయన జ్ఞాపకార్థం సుమారు పది లక్షలతో బస్ షెల్టర్ నిర్మించడం జరిగిందని బస్సులు ఇక్కడ ఆపకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మహిళల రిజర్వేషన్ ఫుల్

»కొన్ని సర్పంచ్ సీట్లు నిల్
»మహిళలతో అభివృద్ధి జరిగేనా..! అటకెక్కేనా..!
»కనీస అవగాహన లేని అభ్యర్థులతో నియామకం..!
»పరోక్షంగా నడిపిస్తున్న అనుచరులు..!
»బస్సు సీటు కాదు సర్పంచ్ సీటు అంటున్న స్థానికులు
»ఇప్పటికే సగం గడువుపాయే...భవిష్యత్ పై ప్రజల మతిపాయే...



కొత్తగూడెం డిసెంబర్ 15 తెలుగు వెలుగు

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రక్రియ విడుదలై తెలంగాణ రాష్ట్రంలో రెండు విడుతాలు పూర్తయిన విషయం స్పష్టమైన విధితంగానే ఉన్నది, స్థానిక సంస్థల ఎన్నికల విభాగాల ప్రవృత్తిగా తెలంగాణ రాష్ట్రాధికార యంత్రంగాం స్థానిక ఎన్నికల నివేదికలో మహిళల అభ్యర్థులకు రిజర్వేషన్ ఇచ్చి పోటీలో ఉత్సాహంగా ఉన్న పురుష అభ్యర్థులకు నిరాశ మిగిలిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా భారీగానే బహిరంగంగా చర్చలు కొనసాగుతున్నాయి,

ప్రస్తుతం జిల్లాలోని రెండు విడతలు పూర్తయిన క్రమేపికి ప్రతిపక్ష మరియు స్వతంత్ర అభ్యర్థులు అధికార పార్టీ నడ్డి విరిచారని గుసగుసలు వినిపిస్తున్నాయి,

రెండు విడతలుగా పూర్తి అయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార ప్రభుత్వం అశ్వరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని సర్పంచ్ స్థానాలను పోగొట్టుకున్నదని, ప్రతిపక్ష ప్రతినిధులు పునాదులు సర్పంచ్ స్థానాల నుంచి ప్రారంభించారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు,

దమ్మపేట మండల వ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల రెండో విడత ఎన్నికల్లో భారీగా మహిళలకు రిజర్వేషన్ సమకూర్చటంతో బస్సు సీటు కాదు సర్పంచ్ సీట్లో కూర్చుంటే గ్రామాలను అభివృద్ధి పరచాలని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

మండలంలో ఓవైపు మాత్రం కనీస అవగాహన లేని అభ్యర్థులతో నామినేషన్లు ఖరారు చేపించి అధికార ప్రోత్సలంతో ప్రమాణ స్వీకారానికి కూడా సిద్ధంగా ఉన్న ఘటనలు మండలంలో అనేకంగానే ఉన్నాయి,

కనీస అవగాహన లేని అభ్యర్థుల సమక్షంలో గ్రామ పాలన నిర్ణీత సమయాలను కూడా కనీస సమయపాలన చేయలేకపోవటంపై గ్రామాలు దారిద్య్రరేఖ దిగువగానపడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని గ్రామ గ్రామాన చర్చలు నడుస్తున్నాయి,

అధికారం ఒకరైతే, పెత్తనం చలాయించేది మరొకరు అన్న సందిగ్ధంలో గెలుపొందిన అభ్యర్థులు కూడా అయోమయంలో ఉండిపోతున్నారు,

తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన ఎంతో ఉత్సాహంగా నడుస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకం రాష్ట్రవ్యాప్తంగా చర్చిని అంశంగా మారిన తరణాలు కొన్ని ఉంటే, ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల నివేదికకు మహిళా సర్పంచులే కావాలంటూ అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ చూపటంపై ఎవరి ప్రోత్సలం ఉందో అర్థం కాని సందిగ్భంలో రాష్ట్ర ప్రజలు నోరు వెల్ల పెట్టుకుంటున్నారు,

తెలంగాణ రాష్ట్ర లో సాధారణ ఎన్నికలు రెండున్నర సంవత్సరాల క్రితం పూర్తి కావడం సగం పరిపాలన జరగటం, స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యంగా నిర్వహించడం, అర్థం కాని వీడని చిక్కుముడి అంటూ ప్రజలు గుసగుసలాడుతున్నారు,

స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలను ప్రోత్సహించడం మంచిదే కానీ బస్సులో సీటు కోసం పరితపించే సన్నివేశాలు ఎదురైతే కచ్చితంగా ప్రభావం అధికార ప్రజాప్రతినిధులపై పడుతుందని పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు,

## రాపోల్ గ్రామ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి



తెలుగు వెలుగు /పరిగి/డిసెంబర్ 15

పరిగి మండల పరిధిలోని రాపోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గండు యశోద వెంకటేష్ కు మద్దతుగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే ప్రభుత్వమని తెలిపారు.కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గండు యశోద వెంకటేష్ కు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళలకు వడ్డీ లేని రుణం ఏర్పాటు చేశామని బిఆర్ఎస్ పార్టీలో భూములు ఇవ్వడం జరిగిందని పది సంవత్సరాల్లో ఇచ్చిన భూములు రికార్డులో ఎక్కించడానికి సమయం సరిపోలేదని అన్నారు. గ్రామంలో గ్యాస్ స్టవ్ లేని వారికి ప్రతి వార్డ్ మెంబర్ ద్వారా గ్యాస్ స్టౌ లేని వారికి ప్రతి ఇంటిలో వచ్చే నెల నుండి గ్యాస్ స్టవ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాకేష్ సాగర్, రవి, నాగవర్ధన్ , పవన్,గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెదమేడపల్లి గ్రామంలో మెరిసిన క్రీడా మాణిక్యం.

»మా పిడి రాజేష్ మాకు పెద్దన్నయ్య అంటూ ఆనందం వ్యక్తం చేసిన శ్రావణి.

మెంటాడ తెలుగు వెలుగు

మండల పరిధిలోగల పెద మేడపల్లి గ్రామంలో సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబంలో పుట్టినప్పటికీ వివిధ క్రీడల్లో పథకాలు సాధిస్తూ అందరి మన్ననలు పొందుతున్న కొయినాన శ్రావణి. తండ్రి కృష్ణ తల్లి సన్యాసమ్మ,అన్నయ్య గౌరిశంకర్ లకే కాకుండా గ్రామంకి,గ్రామ ప్రజలకు కూడా ఎంతో పేరు తెస్తూ ఇటీవల జరిగిన 11,12, 13 తారీకుల్లో ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో జరిగిన అథ్లెటిక్స్ జావలింతో విభాగంలో రెండవ స్థానం సంపాదించి కాంస్య పథకాన్ని కైసం చేసుకొందని కోచ్ చింతల రాజేష్



తెలియజేసారు. కోచ్ రాజేష్ మాట్లాడుతూ శ్రావణి ఆరో తరగతి నుంచి ఆదర్శ పాఠశాలలో చదువుతూ కబడ్డీ జూడో అతలిటిక్స్ వంటి విభాగాల్లో ఎన్నో బహుమతులు సాధించిందని.రాష్ట్ర, జాతీయ స్థాయికి కూడా ఆడిందని ఈ క్రీడా కోటాలోనే ఎన్.సి.సి లో కూడా స్థానం సంపాదించి ప్రస్తుతం మహారాజా కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఆంధ్ర యూనివర్సిటీ తరపున గత రెండు సంవత్సరాల నుంచి జూడో అథ్లెటిక్స్ విభాగాల్లో రానించడం ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న ఈ క్రీడల పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి 3 పర్సెంట్ స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కల్పిస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇంకా ఎన్నో మెడల్స్ సాధించాలని గ్రామ ప్రజలు పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ శ్రావణి ను అభినందించారని తెలియజేశారు.

## సోమ్లా తండా సర్పంచి కి హార్దిక శుభాకంక్షాలు తెలిపిన స్నేహ బృందం

తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి డిసెంబర్ 15



సోమ్లా తండా సర్పంచ్ మాలోత్ ప్రవళిక 21 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు ప్రత్యర్థుల అంచాలకు మించిన గెలుపుగా వారు భావించారు మా వెంటే వుంది మమ్మల్ని గెలిపించిన ప్రతి ఒక్కరికి మేము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు అభివృద్ధి పథకాలతో ఎప్పుడు ప్రజల్లోనే ఉంటామని వారు మాటిచ్చారు

## హెూరా హెూరిగా సాగిన సర్పంచ్ లెక్కింపు వేంకటేశం గారి శ్రీధర్ ఘనవిజయం

రావణాలంకలో రామరాజ్య స్థాపన

తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి డిసెంబర్ 15



స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతసాగర్ గ్రామంలో హెూరాహెూరీగా సాగిన ఎన్నికలు స్థానిక సంస్థ ఎన్నికల్లో నలుగురు పోటీ చేయగా రామస్వామి మహేష్ 25 చౌదం కిసాన్ 267 బోనగిరి బాగులు441 రాగ బాగులు పై 39 ఓట్లతో వెంకటేశం గారి శ్రీధర్ 482 ఓట్లతో గెలుపొందారు ఉత్కంఠగా సాగిన ఎన్నికలు, కుల రాజకీయాలు చేయదని డబ్బుతో ఎవరిని కొనలేమని డబ్బు ఆశ చూపించిన గాని ఎవరికీ లొంగకుండా మంచి చెడు చూస్తారని మంచి మనిషిని ఎప్పుడూ ఓడించలేరని గ్రామస్తులు వెల్లడించారు, మరియు ఉప సర్పంచ్ చిక్కుడు స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, వారు మాట్లాడుతూ పాత పాలకొల్లు చేసిన నిర్లక్ష్యాన్ని మేము సహించమని అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని గ్రామస్తులకు మాటిచ్చారు

# సోండేపూర్ తండాలో సర్పంచ్ అభ్యర్థి ప్రచారం

సర్పంచ్ అభ్యర్థి ఆంగోత్ రాములు

తెలుగు వెలుగు /పరిగి/డిసెంబర్ 15

పరిగి మండల పరిధిలోని సోండేపూర్ తండాలో ఎన్నికల ప్రచారం సర్పంచ్ అభ్యర్థి రాములు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సొండే పూర్ తండాలో మేము చేస్తున్నా ప్రచారానికి గ్రామస్తులు భ్రమరతం పడుతున్నారని తెలిపారు. తండావాసులు ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నన్ను గెలిపిస్తే సేవాలాల్ మహారాజ్ గుడికి లక్ష రూపాయల చందా, ఆడబిడ్డ పెళ్లి కానుకగా 5016 రూపాయలు, విద్యార్థులకు రాత్రి వేళలో టూషన్



ఏర్పాటు,తండాలో సీసీ కెమెరాల అమర్చి వేత, యువతకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వీధిలైట్లు,సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో



ఎన్.తిరుపతి,ఎన్. శివకుమార్, ఏ.బద్రు, ఏ.శంకర్,వి. శివ,ఎ.తులసి బాయ్,ఎన్.సీతా భాయ్,బుడ్డి బాయ్,ఉమ్మి బాయ్, జెమినీ భాయ్,రేణుక భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మొదట మా గ్రామం ఎక్కడ ఉంటుందో ఎవరికి తెలియదు

»బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మల్లమ్మ మల్లేష్



తెలుగు వెలుగు /పూడూరు/డిసెంబర్ 15

వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని పుడుగుర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లమ్మ మల్లేష్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మల్లమ్మ మల్లేష్ మాట్లాడుతూ.... పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్ రెడ్డి సహకారంతో మా పూడుగుర్తి గ్రామాన్ని అందరికీ తెలిసే విధంగా చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు.అదేవిధంగా గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉండి గ్రామానికి సేవ చేస్తున్నానని గ్రామ ప్రజల కోరిక మేరకు సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.మరింత గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.గ్రామంలో ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు మాకు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతు న్నారని తెలిపారు.కావున కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మాదారం గ్రామాన్ని దత్తత తీసుకుంటా:ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

»మాధారం గ్రామంలో జన జాతరగా బయలుదేరిన గ్రామ ప్రజలు

తెలుగు వెలుగు /పరిగి/డిసెంబర్ 15





పరిగి మండల పరిధిలోని పెద్ద మాదారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చిలుకమరి వెంకటేష్ కు మద్దతుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

పలువురు బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే ప్రభుత్వమని,

కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వెంకటేష్ చెప్పినట్లు జీడిగడ్డ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడమే కాకుండా, గ్రామానికి 120 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటం జరుగుతుందని, గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానన్నారు.గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటేసి వెంకటేష్ ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు లాలు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు రమేష్, సాయిరాం, తౌరియా నాయక్, మాధవరెడ్డి, వెంకటరామిరెడ్డి, తిరుమల్ రెడ్డి, రాములు, మంజుల, స్వర్ణలత, బాల్ రెడ్డి,చంద్రయ్య, గోపాల్, మహేందర్, చెన్నయ్య,నర్సింలు, ఆనందం, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మూర్ఛ వ్యాధి తగ్గడం లేదని మనస్థాపం చెంది యువతి ఆత్మహత్య

తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి డిసెంబర్ 15,



చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామానికి చెందిన చింతాకుల యశోద (38) గత కొన్ని రోజుల నుంచి మూర్ఛ వ్యాధితో బాధపడుతూ ఉండగా ఆస్పత్రిలో చూపించిన తగ్గడం లేదని మనస్థాపము చెంది తేదీ 10. నాడు తన వ్యవసాయ పొలం వద్ద ఏదో గుర్తు తెలియని పురుగుమందు తాగింది , ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రామయంపేట్ ఆస్పత్రికి తరలించారు,చికిత్స పొందుతూ సోమవారం నాడు ఆసుపత్రి లో మన్నించింది, ఇట్టి విషయములో మృతురాలి తల్లి ఇక్కిరి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి వచ్చే ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వానిదే

»ఓ.బి.సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేన్న ఈశ్వరప్ప

**తెలుగు వెలుగు /పరిగి/డిసెంబర్ 15**

పరిగి అసెంబ్లీ లోని పరిగి, పూడూర్, దోమ, కుల్కచర్ల చౌడాపూర్ మండలాలలోని భారతీయ జనతా పార్టీ బల పరచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించండి అని డా"వెన్న ఈశ్వరప్ప బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ మోర్చా తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ...పరిగి అసెంబ్లీలోని అన్ని గ్రామాల అభివృద్ధికి వచ్చే ప్రతి పైస మోడీ బీజేపీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది అని తెలిపారు. గ్రామాలలో రోడ్లు, డ్రైనేజ్, ఎలెక్ట్రికల్ లైట్లు, రైతు వేదికలు,స్మశావాటికలు,మొక్కలు నాటడం, త్రాగు నీటి వసతి కోసం బోర్లు వేయడం ప్రతీ



అభివృద్ధి పనీ కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుచున్నది అన్నారు.కేంద్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్క ఇంటిలోని కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం, రైతులకు ఏకరాకు రూ 6,000లు,ఎరవులలో అధికంగా సబ్సిడీ, గ్యాస్ సిలిండర్లలో సబ్సిడీ, అన్ని వర్గాలకు సబ్సిడీలతో బ్యాంకుల ద్వారా లోన్స్, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ వ్యవసాయ కూలీలకు పని గ్యారంటీ ఇలా అనేకమైన కేంద్ర పథకాల ద్వారా ప్రతి ఒక్కరూ అభివృద్ధి కొరకు భారత దేశ ప్రధన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ద్వారా అహర్నిశలు కృషి చేస్తున్నారు అని తెలిపారు.గ్రామానికి కుటుంబాలు బాగుపడెందుకు ఇంకా ఏదైనాసరే వచ్చే ప్రతి పైస అన్ని మోడీ బిజెపి ప్రభుత్వమే ఇస్తుంది అని తెలిపారు.బిజెపి పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులను స్థానిక ఎన్నికలల్లో మండలంలో ప్రజలందరూ అత్యధిక సంఖ్యలో మీ అమూల్యమైన ఓట్లను వేసి అత్యధిక సంఖ్యలో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల పెంటయ్య గుప్తా, బిజెపి పరిగి పట్టణ అధ్యక్షులు జి.బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో మూడవ దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

»జిల్లా ఎస్.పి స్నేహ మెహ్రా

**తెలుగు వెలుగు /పరిగి/డిసెంబర్ 15**

వికారాబాద్ జిల్లాలోని పరిగి, కుల్కచర్ల, దోమ, చెన్గోముల్ చౌడాపూర్ మండలాల పరిధిలో రేపు జరగబోయే మూడవ దశ పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జిల్లాలో మొత్తం 145 పోలింగ్ లొకేషన్లలో ఎన్నికలు నిర్వహించ నున్నట్లు ఈ బందోబస్త్ విధుల కోసం సుమారు 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తు న్నట్లు తెలిపారు. ఈ



సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... నిన్న టి సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెంట్ పీరియడ్'ప్రారంభమైందని, పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించ బడిందని తెలిపారు.ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు, విద్వేషపూరిత ప్రచారాలు చేసినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# గౌతా పూర్ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతాం

»యువ నాయకుడు మల్లె కేడి చిరంజీవి
»కత్తెర గుర్తుకు ఓటేస్తే బాధ్యతాయుతమైన పాలన
»ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మద్దతు ..

**తెలుగు వెలుగు / డిసెంబర్ 15/షాద్ నగర్**

స్థానిక ఎన్నికలలో గౌతా పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లె కేడి చిరంజీవి కి ప్రజలు అవకాశం ఇస్తే, గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టి చూపిస్తామని అయన స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన పాలన అందించడానికి ' కత్తెర గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రచారం

స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్వయంగా గౌతాపూర్ గ్రామాన్ని సందర్శించి, యువ నాయకుడు మల్లె కేడి చిరంజీవి ఎన్నికల ప్రచారానికి మద్దతుగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిరంజీవి కి ప్రజల ఆశీస్సులు, సహకారం అందించాలని కోరారు.

మల్లె కేడి చిరంజీవి లాంటి యువ నాయకత్వం



గ్రామానికి ఎంతైనా అవసరం. వీరికి ప్రజలు అవకాశం ఇస్తే, అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయి. ప్రభుత్వం తరపున అన్ని రకాల నిధులు, సహకారం అందించి గౌతాపూర్ గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హామీ ఇచ్చారు.

## అభివృద్ధి ప్రణాళికలు

సర్పంచ్ అభ్యర్థి మల్లె కేడి చిరంజీవి తన ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ... గ్రామ సమస్యలన్నిటినీ గుర్తించామని, వాటి పరిష్కారానికి స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ప్రతి రూపాయిని పారదర్శకంగా, గ్రామాభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా



తాగునీటి సమస్య పరిష్కారం, అంతర్గత రోడ్ల నిర్మాణం, మెరుగైన పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను అని వారు అన్నారు . నాకు ఒక అవకాశం ఇచ్చి, కత్తెర గుర్తుకు ఓటు వేసి, బాధ్యతగా పనిచేసే అవకాశం కల్పించండి, అని ఆయన గ్రామస్తులను అభ్యర్థించారు. ?ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి చిరంజీవి బృందం గ్రామ వీధుల్లో తిరుగుతూ ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల చిహ్నాన్ని పరిచయం చేస్తూ, తమకు ఓటు వేయాల్సిందిగా కోరారు. ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దామరగిద్ద మండలంలో నాలుగు సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకున్న సిపిఎం పార్టీ

**నారాయణపేట జిల్లా, డిసెంబర్ 15,(తెలుగు వెలుగు ):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో దామర గిద్ద మండలంలో సర్పంచ్ లుగా సిపిఎం పార్టీ నాలుగు గ్రామాలను కైవాసం చేసుకుంది. హెూరాహెూరీ మధ్య ఉత్కంఠంగా సాగిన ఎన్నికల ప్రక్రియ ఉద్మలగిద్ద సర్పంచ్ గా సత్యమ్మ గోపాల్,ముస్తపెట్ సరస్వతి ఆంజనేయులు గౌడ్, దేశాయిపల్లి సర్పంచ్ గా లాలప్ప,అయ్యవారి పల్లి సర్పంచ్ గా అనంతమ్మ గెలుపొందారు. దామరగిద్ద మండలంలో సిపిఎం పార్టీకి మంచి పట్టు ఉంది. ఈ సందర్భంగా వారు









మాట్లాడుతూ గ్రామ ప్రజలు తన వెంట ఉండి,నడిపించి నిలిపినందుకు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండ,అండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు.జిల్లాలలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు తెలిపారు.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం,

**సికింద్రాబాద్ తెలుగు వెలుగు**

ముషీరాబాద్ లో శ్రీ వీర మణికంఠ సేవా సమితి సభ్యుడు కోదూరు రాజు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం, వీరాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దీక్షలో ఉన్న



స్వాములకు 41 రోజులపాటు,స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు, మా సేవా సమితికి సుమారు 300 నుండి 400 మంది స్వాములు హాజరవుతారు అని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప యొక్క ఆశీస్సులు పొందుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరాజ్, రాజ్ కుమార్, కంది గంటి గోపాల్ రావు, జోగేష్ పటేల్, సత్యనారాయణ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# యూత్ క్రిస్మస్ సంబరాలు

యూఏఈ దేశంలోని ఫెయిత్ ఫుల్ గాస్పల్ కరమ చర్చ్, కరామలోని కెరీర బిల్డింగ్ నందు యూత్ క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, సంఘ కాపరి పాస్టర్ యేసు అధ్యక్షత వహించగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీల శామ్యూల్ రత్నం ఆహ్వానం పలికి కారు. ముఖ్య ప్రసంగీకులు ప్రవీణ్ మాట్లాడుతూ వృద్ధుడైనటువంటి పౌలు యవనస్తుడు అయినటువంటి తిమోతికి రాసిన లేఖలో మొదటి తిమోతి నాల్గవ అధ్యాయం 11-13 వచనాలలో చెప్పబడినట్లు " నీయవ్వనమును బట్టి ఎవ్వడు నిన్ను తృణీకరింప నీయ కు గాని మాటలలోనూ, ప్రవర్తనలోనూ, ప్రేమలోనూ, విశ్వాసంలోనూ, పవిత్రుత లోనూ, విశ్వాసులకు మాదిరిగా ఉండుము". అన్నట్లు యవ్వనస్తులు అనగా యూత్ ఈ ఐదు విషయంలో క్రీస్తు పోలిన వారిగా ఉండవలెనని ఆకాంక్షించారు. మాటలు అవునంటే అవునని కాదంటే కాదని యు వలే ఉండవ నని, ప్రేమ విషయంలో నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనగా నీవు ఏ మాటలు అంటే బాధపడతావో అటువంటి మాటలు ఎదుటివారిని అనురాధని, అందరిని ఒకే ప్రేమతో చూసుకోవాలి అన్నారు. అనంతరం యూత్ తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు వాసు పొడిపి రెడ్డి, మరియు పాస్టర్ సెల్వరాజ్ రావులపాలెం, ఓషియన్ స్టార్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లి శీను బాబు, బైకో కృష్ణారెడ్డి, ప్రమోద్ కుమార్, శ్రావణి శెట్టి తాళ్లూరు బ్రహ్మా, సిస్టర్ మేరీ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ పోరాటం

**పేదల వైద్యంపై దాడిని ప్రజలు అంగీకరించరు: ఎంపీ గురుమూర్తి**

రాష్ట్రంలోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిందని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. ఈ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు ప్రజల ఆరోగ్య హక్కులను హరించే చర్యలుగా ఆయన విమర్శించారు. పార్లమెంటు ఆవరణలో వైసీపీ ఎంపీలు మెడికల్ కాలేజీల ఉద్యమ చిత్రాలను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎంపీలు వైఎస్ అవినాష్ రెడ్డి, మద్దిల గురుమూర్తి, అయోధ్యా రామిరెడ్డి, గుమ్మా తనూజా రాణి పాల్గొన్నారు.

అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా 500 పడకల ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ విభాగాలు, పారామెడికల్ కోర్సులతో సమగ్ర మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. కోవిడ్ వంటి అత్యవసర పరిస్థితుల్లో జిల్లా స్థాయిలోనే ప్రజలకు వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ కాలేజీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల పన్నుల డబ్బులతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. లాభార్జనే లక్ష్యంగా తీసుకున్న ఈ విధానాన్ని ప్రజలు ఎప్పటికీ అంగీకరించరన్నారు.

వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమం చేపట్టామని, ప్రజలు స్వచ్ఛందంగా భారీగా పాల్గొని సంతకాలు అందించారని తెలిపారు. ఈ నెల 18న వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్ర గవర్నర్‌ను కలిసి సంతకాలు సమర్పించనున్నారని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, వైద్య విద్య భవిష్యత్తు కోసం ప్రతి స్థాయిలో పోరాడుతున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ప్రజల పక్షాన ఈ పోరాటం కొనసాగుతుందని ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు.

# హెూరా హెూరి పోరులో తాలూకా మహేశ్వరి సాయిబాబా విజయం

ఉప సర్పంచ్ గా పబ్బ నాగేష్ గుప్త

**తెలుగు వెలుగు చేగుంట, ప్రతినిధి డిసెంబర్ 15**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చేగుంట మండలం చందాయిపెట్ గ్రామం లో





ఎనిమిది మంది అభ్యర్థులు పోటీ చేయగా, చివరి వరకు ఉత్కంఠంగా సాగిన ఎన్నికల ప్రక్రియ, చివరికి 430 ఓట్లతో తమ సమీప అభ్యర్థి పైన గెలుపొందారు. 9వ వార్డ్ మెంబెర్ పబ్బ నగేష్ గుప్తా ను గ్రామ ఉపసర్పంచ్ గా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తన వెంట ఉండి,నడిపించి నన్ను విజయ పతన నిలిపినందుకు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండ, దండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు.

# పరిగి లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**తెలుగు వెలుగు /పరిగి/డిసెంబర్ 15**

పరిగి పట్టణానికి చెందిన దుంపల్లి వెంకటేశ్ నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ



కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి,సంపత్ గురుస్వామి,ప్రకాష్ గురుస్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్,సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, జ్యోతి స్వామి,వార్ల రవి, నర్సింలు, బలాల ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ వెంచర్ లో గుర్తుతెలియని మృతదేహం

**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి డిసెంబర్ 15,**

చేగుంట పట్టణ కేంద్రంలో గల వడియారం రైల్వే స్టేషన్ సమీపంలో గల బాలాజీ వెంచర్ లో సుమారు (55) వయసు కలిగిన వ్యక్తి మృతుదేహం కనిపించింది, ఇది






గమనించిన స్థానికులు చేగుంట పోలీసులకు సమాచారం అందించారు, ఘటన స్థలానికి చేరుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి విచారణ చేపట్టారు, మృతుడు ఎవరన్నది, ఎలా మరణించాడు అనేది వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.

# పద్మారావు నగర్ లో బి జనార్ధన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం,

**సికింద్రాబాద్ తెలుగు వెలుగు**

పద్మారావు నగర్ లో బి జనార్ధన్ ఆధ్వర్యంలో



అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం, శివానంద ఆశ్రమంల లో నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీక్షలో ఉన్న

స్వాములకు 41 రోజులపాటు,స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు, మా ఆశ్రమం కి రోజు సుమారు 300 నుండి 400 మంది స్వాములు హాజరవుతారు అని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప యొక్క ఆశీస్సులు పొందుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# హామీల వర్షం.. అమల్లో శూన్యం







- బీజేపీ- కాంగ్రెస్ పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి
- గ్రామల అభివృద్ధి నా బాధ్యత
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
ఎన్నికల ముందు ప్రజలకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కదాన్ని కూడా అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం మండిపడ్డారు. ప్రజలకు 420 హామీలు ఇచ్చి, 420లా వ్యవహరిస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.

సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం హుజురాబాద్ జమ్మికుంట మండలం వీణవంక మండలలో వెంకట్రావుపల్లి రంగాపూర్ చెల్పూర్ నాగంపేట నర్సింగాపూర్ చల్లూర్ గ్రామలలో నిర్వహించిన రోడ్ షోలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడారు.... కాంగ్రెస్ పార్టీ అసాధ్యమైన, అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలన మొదలైన నాటి నుంచి రాష్ట్ర ప్రజలకు కష్టాలే మిగిలాయని అన్నారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో రైతును రాజుగా చేసి, తెలంగాణను అభివృద్ధి దిశగా నడిపించారని గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రైతాంగాన్ని బలోపేతం చేసిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నింటినీ నిలిపివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పథకాలన్నీ బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించినవేనని స్పష్టం చేశారు.కళ్యాణ్ లక్ష్మి పథకంలో లక్ష 16 వేల రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.

మహిళలకు నెలకు రూ.2500, గ్యాస్ సిలిండర్‌పై రూ.500 సబ్సిడీ, వికలాంగులకు రూ.6000, వృద్ధులకు రూ.4000 ఇస్తామని చెప్పి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామలలో బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్‌ను గెలిపిస్తే మిగిలి ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా తీసుకుంటానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటేసి గెలిపించండి

- గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
- మడిపల్లి సర్పంచ్ అభ్యర్థి గంగారపు సుమలత- రఘు






**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
సర్పంచ్ ఎన్నికల్లో అమూల్యమైన ఓటును వేసి గెలిపిస్తే, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గంగారపు సుమలత -రఘు తెలిపారు. ఆదివారం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బ్యాటు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజలకు ఈసం ఈ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కార్యకర్తలతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపు కాంగ్రెస్









- బెదిరింపుల వైపు బీఆర్ఎస్
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి,అభివృద్ధికి సహకరించండి.
- కార్యకర్తలకు అండగా నేనున్నా
- హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు

**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
హుజురాబాద్,వీణవంక,ఇల్లందుకుంట,జమ్మికుంట మండలాల్లో ఎన్నికల ప్రచారంలో హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ పాల్గొన్నారు.

ఈ నెల 17న జరిగే మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని తద్వారా గ్రామాల అభివృద్ధికి తాము మరింత తోడ్పడతామని హామీ ఇచ్చారు..సోమవారం హుజూరాబాద్ మండలంలోని మాందాడిపల్లి,రాజపల్లి,పోతిరెడ్డి పేట,జూపాక,జమ్మికుంట మండలంలోని మడిపల్లి,వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు,గ్రామస్థులు బాణాసంచాతో,డప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలు రాగానే అభివృద్ధి గురించి బీఆర్ఎస్ పార్టీ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,బెదిరింపు రాజకీయాలు చేయడం తప్ప,కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏం లేదని,కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని అండగా నేనున్నా అని తెలిపారు.ఈ ప్రాంతంలో ఒక్కసారి ఓడిపోతే వెంటనే పక్క ప్రాంతానికి వెళ్ళిన నాయకుడు మనకు అవసరమా అని ప్రశ్నించారు? 2 ఏళ్లలో తట్టెడు మట్టి తీయని కౌశిక్ రెడ్డి రాబోయే మూడేళ్లలో ఏం చేస్తాడని,కౌశిక్ రెడ్డికే దిక్కు లేదు అలాంటప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే ఏం ఉపయోగం ఉంటుందని,ఉరికి మంచి చేసే నాయకులను ఎన్నుకోవాలని అప్పుడే ఊరు అభివృద్ధి జరుగుతుందని అన్నారు.బుధవారం పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవాలయముల నిజ అర్థాన్ని తెలిపే త్రైత సిద్ధాంత గ్రంథాల ప్రచారం



**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
త్రైత సిద్ధాంతం – ప్రబోధ సేవా సమితి – ఇందూ జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట మండలంలోని విలా సాగర్, గంద్రపల్లి గ్రామాల్లో ఇంటింటా త్రైత సిద్ధాంత భగవద్గీత , త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ

త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా దేవాలయముల నిజ అర్థము తెలియబడుతుంది అని, ఏడు గోపురాలు , ఏడు ద్వారాలు, ధ్వజస్తంభము, గంట, ప్రదక్షిణలు మొదలగు వాటికి సంబంధించిన రహస్య జ్ఞానం, శరీరము దేవాలయమైతే అందులో ఉన్న ఆత్మను దేవుడిగా తెలుసుకోవడమే నిజమైన జ్ఞానము అని ప్రచారం చేశారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది. ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు రావుల తిరుపతి , గోపికృష్ణ , సతీష్ చారి, రమేష్ చారి, కుమారస్వామి, రమేష్, వంశీకృష్ణ, సంతోష్, రాహుల్ , శ్రవణ్, అభిరామ్, సిద్ధార్థ, ప్రియాంక , జ్యోతి , సరిత, శకుంతల , చంద్రమ్మ, సుమలత , ఆశ్రిత, అద్వితీయ ల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఆశ్రమానికి పదివేల రూపాయల విలువగల గ్లీజార్ వితరణ


**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
జమ్మికుంట పట్టణ పరిధిలోని కేశవాపూర్ గ్రామానికి చెందిన మిరిపాల తిరుపతిరావు జ్యోతి పుణ్య దంపతుల కుమారుడు మిరిపాల మనోజ్ రావు 23వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, 10,000 రూపాయల విలువ గల గ్లిజార్ నీ ఆశ్రమానికి ఆదివారం అందజేశారు.

దివ్యాంగ విద్యార్థులకు రెస్టిలేషన్ పవర్ , రోగ నిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుందని చల్లటి నీళ్లు దివ్యాంగ విద్యార్థులకు

పడవని, గ్లిజార్ ఆశ్రమానికి అందించి, వేడి నీటి సౌకర్యాన్ని కల్పించిన మిరిపాల మనోజ్ రావు కు మా పేరెంట్స్ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ నాయకులు టంగుటూరి రాజకుమార్ హాజరై మాట్లాడుతూ...







ఎన్నో ఒడి,దుడుకులను, దాటుకుంటూ గౌరవ దాతలను అందరినీ ఆశ్రమానికి ఆహ్వానిస్తూ,అందరిని కలుస్తూ, దివ్యాంగ పిల్లల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ, బుచ్చి రాములుకు అన్ని రకాలుగా చేదోడు,వాదోడుగా ఉంటామని ఆశ్రమానికి సహకరిస్తామని,

ఆశ్రమానికి గ్లిజార్ అందజేసిన మురిపాల మనోజ్ రావుకు మా ధన్యవాదాలను తెలిపారు.


ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఒజ్జ.శ్రీనివాస్ , మిరిపాల మనోజ్ రావు గారు,పేరెంట్స్ కమిటీ సభ్యులు అయిత మధు తో పాటు తదితరులు పాల్గొన్నారు.


# వేధింపులపై కమిటీతో విచారణ మహిళా వర్సిటీ ప్రిన్సిపల్ వెల్లడి

కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో లైంగిక వేధింపుల వ్యవహారం కలకలం రేపింది. అయితే ఈ ఆరోపణలపై వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని స్పందించారు.మెస్ ఇంచార్జ్ వినోద్ తప్పు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులతో పాటు యూనివర్సిటీ నుంచి ప్రత్యేక కమిటీని వేసి విచారిస్తున్నామన్నారు. విద్యార్థులపై వేధింపులు జరిగాయని స్థానిక పోలీసులు ఇప్పటికే సమాచారం అందించారని.. వేధింపులపై హాస్టల్ వార్డెన్‌కు, ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు గతంలో ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని తెలిపారు. మెస్ ఇంచార్జ్ వినోద్‌పై గతంలో ఎలాంటి ఆరోపణలు లేవని అన్నారు. లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యార్థులు ఎవరో తెలియదని చెప్పారు. ఫిర్యాదు చేసిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోని టార్గెట్ చెయ్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు సమస్యలుంటే మొదటగా తమకు చెప్పాలని కోరారు. విద్యార్థులు అభద్రతా భావానికి గురి కావద్దని సూచించారు. యూనివర్సిటీ, హాస్టల్ మెస్‌లో విద్యార్థుల వసతులకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. హాస్టల్‌లో తక్కువ స్థలంలో ఎక్కువ మంది విద్యార్థులు వసతి ఉంటున్నారని తెలిపారు. సీసీ కెమెరాలు కొరత వేధిస్తోందని చెప్పారు. ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని కోరారు.

# ఎంపీ ఈటల పరామర్శ

**తెలుగు వెలుగు (ప్రతినిధి జమ్మికుంట)**
జమ్మికుంట పట్టణానికి చెందిన వీ6 వెలుగు రిపోర్టర్ కొలగాని రాజేందర్ మాతృమూర్తి కొలగాని రాధమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆదివారం రాజేందర్ రిపోర్టర్ కుటుంబ సభ్యులను





పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు.ఈ పరామర్శలు ఎంపీ వెంట మాజీ జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, అశోక్, నసీరుద్దీన్ తో పాటు నాయకులు ఉన్నారు.

# తిరుమల తరహాలో అన్ని ఆలయాల్లో యూపిఐ పేమెంట్లు

దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు, క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల ఆయన కార్యాలయంలో సోమవారం ఉదయం సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఐదువేల ఆలయాలకు గాను అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా
- కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- ఇంటింటి ప్రచారంలో ఇండ్ల లలిత కనకయ్య



**కుకునూరుపల్లి డిసెంబర్ 15, తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఇండ్ల లలిత కనకయ్య బరిలో ఉన్నారు. సోమవారం నాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఇండ్ల లలిత కనకయ్య మాట్లాడుతూ ఆశతో కాదు ఉన్నత ఆశయాలతో మీ ముందుకు వచ్చామని, నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. తనను గ్రామ సర్పంచిగా గెలిపిస్తే ముందుగా గ్రామంలో బొడ్రాయి పండుగ ఘనంగా నిర్వహిస్తామని, అలాగే గ్రామదేవతల పండుగలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రభుత్వ నిధులతో ఇప్పటికే సిసి రోడ్ల పనులు మొదలయ్యాయని, మిగిలి ఉన్న సిసి రోడ్లు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రిని కలవడం జరిగిందని ఇంకా గ్రామనికి 100 ఇందిరమ్మ ఇల్లు కావాలని, అలాగే గ్రామానికి ఒక మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల, ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసులకు నూతన భవనాలను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. గ్రామంలో తను 30 సంవత్సరాల పాటు భవన నిర్మాణ కార్మిక రంగంలో ఉన్నానని, గ్రామంపై గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన తనకు ఉందని, గ్రామ ప్రజలందరూ ముఖ్యంగా యువత, మహిళలు పార్టీలకతీతంగా కత్తెర గుర్తుపై ఓటు వేసి అలాగే, మా వార్డు మెంబర్ అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జాలిగామ సర్పంచ్ సునీత ఆంజనేయులు గౌడ్ కు ఘన సన్మానం



**గజ్వేల్ డిసెంబర్ 15, తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామ సర్పంచిగా ఇటీవల ఎన్నికైన తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ ను సోమవారం వారి స్వగృహంలో వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ జాలిగామ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ కు వారి బృందానికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపి జాలిగామ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని రాష్ట్రంలోనే ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు వేసుకుంటూ అందరితో మమేకమై మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు,వారితో పాటు సురేష్ గౌడ్, కవిందర్, నాని, తదితరులు పాల్గొన్నారు

# కాప్రా ను,జమ్మిగడ్డ, ను ప్రత్యేక డివిజన్ గా కోరుతూ స్థానికుల ఆందోళన..

» సర్కిల్ కార్యాలయం ముట్టడి
» స్పందించని డిసి జగన్ పై సర్వత్ర నిరసన..,
» నియంతలా వ్యవహరిస్తున్న జగన్
» సర్కిల్ కార్యాలయంలో తీవ్ర ఉద్రిక్తత
» ఏసిపి, సిఐల జోక్యంతో దిగివచ్చిన డీసీ...





**తెలుగు వెలుగు కాప్రా, డిసెంబర్ 15 :**
కాప్రా డిసి జగన్ పై సర్వత్ర నిరసన వ్యక్తమవుతుంది. ఆయన నియంతలా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. జిహెచ్ఎంసి డివిజన్ల పునర్విభజనలో భాగంగా సోమవారం ఆందోళనకారులతో సర్కిల్ కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. డివిజన్ 16కు కుషాయిగూడ పేరు పెట్టాలని కోరుతూ కుషాయిగూడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా జమ్మిగడ్డ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ జమ్మిగడ్డ కాలనీల వాసులు మరొక ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రెండు డిమాండ్ల సాధన కోసం సోమవారం దాదాపు 300 మంది సర్కిల్ కార్యాలయాన్ని ముట్టడించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉండడంతో డిసి చాంబర్ లోనే ఉన్నారు. కిందికి వచ్చి ఆందోళనకారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించాలని కోరడంతో ఆయన కిందికి రావడానికి నిరాకరించారు. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించిన అనంతరం వినతి పత్రం సమర్పించడానికి సిద్ధమయ్యారు. దీంతో ఇద్దరు, ముగ్గురు వచ్చి వినతిపత్రం సమర్పించాలని సూచించారు. ఇందుకు ఆందోళనకారులు ఏకీభవించలేదు. ఇరుకైన గదిలో ప్రజావాణి కార్యక్రమంలో నిర్వహిస్తున్న డీసీని గతంలోనే సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని పలువురు సూచించినప్పటికీ లాభం లేకుండా పోయింది. దీంతో సమస్యలు చెప్పుకునేందుకు వస్తున్న వందలాది మందికి ఇబ్బందిగా తయారైంది. దీంతో ఆందోళనకారులు డీసీ కిందికి వచ్చి వినతిపత్రం స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఇందుకు డిసి నిరాకరించడంతో ఆందోళనకారులు డీసీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో సర్కిల్ కార్యాలయంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, సిఐ భాస్కర్ రెడ్డి జోక్యం చేసుకొని డీసీని కిందికి పిలిపించారు. డిసి ఇరు వర్గాల వాదనలు విని, వినతి పత్రాలు స్వీకరించడంతో ఆందోళన సద్దుమణిగింది. ఈ సందర్భంగా ఆందోళనకారులు డీసికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన వంటేరు ప్రతాప్ రెడ్డి

- భాస్కర్ మృతి బి ఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు



**గజ్వేల్ డిసెంబర్ 15, తెలుగు వెలుగు**
తెలంగాణ ఉద్యమకారుడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కోమటి బండ గ్రామం టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మృతుడు భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు భాస్కర్ మృతి బి ఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ ఉద్యమంలో భాస్కర్ టిఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు ఒక మంచి నాయకున్ని టిఆర్ఎస్ పార్టీ కోమటిబండ గ్రామంలో కోల్పోయింది అన్నారు, భగవంతుడు భాస్కర్ పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని కోరుకున్నారు భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు వారి వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, గజ్వేల్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా మాజీ జెడ్పిటిసి పంగా మల్లేశం, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గ్రామస్తులు తదితరులున్నారు

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

- బి ఆర్ఎస్ పార్టీ ప్రతాప్ రెడ్డి
-గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందాం-
-బిఆర్ఎస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి
-





**కుకునూరుపల్లి డిసెంబర్ 15,తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలంలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సోమీ రేణుక భగవంతం మద్దతు తెలుపుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి లకుడారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి సర్పంచ్ అభ్యర్థి సోమీ రేణుక భగవంతం ఓటు వేస్తామని నినాదాలు చేస్తూ లకుడారం గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు గ్రామ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు తదితరులున్నారు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ ఎన్నికల ప్రచార నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు గ్రామాలలో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తామని బ్రహ్మరథం పడుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని గ్రామాలు కెసిఆర్ హయాంలోని అభివృద్ధి చెందాయని గ్రామాలలో కేసీఆర్ హయాంలోని సంక్షేమం వెళ్లి విడిచిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## గురువన్నపేట అభివృద్ధే ధ్యేయం - సర్పంచ్ అభ్యర్థి జహంగీర్



**కొమరవెల్లి డిసెంబర్ 15, తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం గురువన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థి బుడిగే జహంగీర్ సోమవారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నాకు గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని నాయకుడుగా కాదు సేవకుడిగా వస్తున్నానని,గురువన్నపేట గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, విద్య వైద్యం ఉపాధి అవకాశాలతో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు

## అనుమానాస్పద స్థితిలో హాలీవుడ్ డైరెక్టర్ మృతి

**- లాస్ ఏంజెలెస్ బ్యూరో డిసెంబర్ 14 తెలుగు వెలుగు**



హాలీవుడ్ డైరెక్టర్ రాబ్ రీనర్ (78), ఆయన సతీమణి మిచెల్ సింగర్ లాస్ ఏంజెలెస్‌లోని తమ నివాసంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. వారి శరీరాలపై కత్తిగాయాలు కనిపించాయి. పోలీసులు ఈ ఘటనపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాబ్ రీనర్ ఐదు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో సేవలందించారు. సపోర్టింగ్ యాక్టర్‌గా ఆయన నటనకు రెండు ఎమ్మీ అవార్డులు లభించాయి. ఆయన స్టాండ్ బై మీ, ది ప్రిన్సెస్ బ్రైడ్, వెన్ హారీ మెట్ సలీ తదితర సినిమాలకు దర్శకత్వం వహించారు....

# డిగ్నిటీ హౌసింగ్ సొసైటీలో ప్రజాస్వామ్య విజయం - 7 బ్లాక్‌ల అధ్యక్షులతో ఘనంగా ప్రమాణ స్వీకారం-

- కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో ఎన్నికల అధికారులు సమక్షంలో బాధ్యతలు స్వీకరించిన నూతన నాయకత్వం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 15 తెలుగు వెలుగు**
గాజులరామారం, కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలోని టు బి హెచ్ డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో విజయవంతంగా పూర్తయ్యాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏడు బ్లాక్‌లకు గెలుపొందిన అధ్యక్షులతో పాటు సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన సదుల వేణు నేడు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన ఎన్నికల సంబంధిత అధికారులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నివాసితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన బ్లాక్ అధ్యక్షులు:1వ బ్లాక్ అధ్యక్షుడు: షఫీ, 2వ బ్లాక్ అధ్యక్షుడు,: మోహన్ రెడ్డి, 3వ బ్లాక్ అధ్యక్షుడు,: వేణు, 4వ బ్లాక్ అధ్యక్షుడు: సాజిద్, 5వ బ్లాక్ అధ్యక్షుడు: ఖయ్యూం, 6వ బ్లాక్ అధ్యక్షుడు రెహమాన్,7వ బ్లాక్ అధ్యక్షుడు బ్రహ్మనాయుడు. ఈ సందర్భంగా మాట్లాడిన సొసైటీ చైర్మన్ సదుల వేణు, డిగ్నిటీ హౌసింగ్ సొసైటీలో నివాసితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని, పారదర్శకతతో కూడిన పాలన అందిస్తామని తెలిపారు. నివాసితులందరి సహకారంతో సొసైటీని ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. నూతన నాయకత్వం ఏర్పాటుతో డిగ్నిటీ హౌసింగ్ సొసైటీలో ప్రజాస్వామ్యం మరింత బలపడిందని, ఇది ప్రజాస్వామ్య విజయానికి మరో అర్థాన్ని చాటుతోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## వార్డుల పునర్విభజన లోటుపాట్లను సర్దుబాటు చేయాలి.. మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి



**హైదరాబాద్ బ్యూరో డిసెంబర్ 15 తెలుగు వెలుగు**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల జరిగిన వార్డుల పున్నర్ విభజనలో లోటుపాట్లను సర్దుబాటు చేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు, కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ కర్నల్ గారిని కోరడం జరిగింది ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలో సర్దుబాటు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి,సీనియర్ నాయకులు వివిధ డివిజన్ల కాంగ్రెస్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఓటు గెలుపోటములు తారుమారు

- కోడలి కోసం అమెరికా నుండి వచ్చి ఓటేసిన మామ..
- సర్పంచ్ గా నిలబడిన కోడలి కోసం మామ అమెరికా నుండి వచ్చి మరీ ఓటు.....
- సర్పంచ్ ఎన్నికలలో.ప్రతీ ఓటు విలువైందే ..తాజా ఉదాహరణ..!

**నిర్మల్ జిల్లా (లోకేశ్వరం) ప్రతినిధి డిసెంబర్ 15 తెలుగు వెలుగు**



ఒక్క ఓటే కదా అని నిజంగా వదిలేసి ఉంటే.. ఈరోజు పరిస్థితి వేరుగా ఉండేది..!ఓటు వేయడం హక్కు.. మనందరి బాధ్యత ఇంటిపక్కనే పోలింగ్ బూతు ఉన్నాకూడ ఓటువేయడానికి బద్ధకించే అర్బన్ ఎడ్యుకేటెడ్ అజ్ఞానులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి.అమెరికా నుండి వచ్చి ఓటు వేసిన మామ.. ఒక్క ఓటు తేడాతో విజయం సాధించిన కోడలు వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో విజయం సాధించిన ముత్యాల శ్రీవేద ముత్యాల శ్రీవేద ఎన్నికల్లో నిల్చుందని అమెరికా నుండి 4 రోజుల ముందు స్వగ్రామానికి వచ్చి ఓటు వేసిన ఆమె స్వయాన మామ ముత్యాల ఇంద్రకరణ్ రెడ్డి ఎన్నికల్లో 426 ఓట్లకు గాను 378 పోలవ్వగా.. శ్రీవేదకు వచ్చిన ఓట్లు 189, హర్షస్వాతికి వచ్చిన ఓట్లు 188, చెల్లని ఒక్క ఓటు.. చూడండి విధి విచిత్రం అంటూ.. గ్రామంలోని ప్రజలంతా.. కోడల్ని గెలిపించడానికి. అమెరికా నుండి మామ రావడం. గ్రామంలో పెద్ద ఎత్తున చర్చోప,చర్చలకు దారితీసింది.. ఇది కాల మహిమ. గ్రామ ప్రజలు పేర్కొనడం విశేషం

## నాలుగు డివిజన్లు చేయాలని కమిషనర్ కన్నన్ కు వినతి



**జిహెచ్ఎంసి,బోడుప్పల్,తెలుగు వెలుగు**
జనాభా ప్రాతిపదికన బోడుప్పల్ ను నాలుగు డివిజన్లుగా విభజించాలని సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ కన్నన్ ను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి,బిఆర్ఎస్ శ్రేణులు కమిషనర్ ను కలిసి బోడుప్పల్ ను 4 డివిజన్స్ చేయాలి అని వినతి పత్రం అందజేశారు. ఇందులో శ్రీహరి గౌడ్,ఉప్పరి విజయ్ పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456